# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 365 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.09.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## తలదాచుకున్న పాకిస్తాన్ ప్రధాని



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

పాకిస్తాన్ దాడులతో భారత్ ప్రతి దాడులకు దిగింది. పాక్ లోకి చొచ్చుకెళ్లి మరీ భీకర దాడులు చేస్తోంది. ఇస్లామాబాద్ లో పాకిస్తాన్ ప్రధాని షెహబాబ్ షరీఫ్ ఇంటి దగ్గర బాంబు పేలుడు సంభవించినట్లు సమాచారం. పాక్ ప్రధాని ఇంటి దగ్గర డ్రోన్లతో భారత్ దాడి చేసింది. వెంటనే అలర్ట్ అయిన పాక్ ఆర్మీ.. భద్రత నడుమ ప్రధాని షరీఫ్ ని సురక్షిత ప్రాంతానికి తరలించినట్లు తెలుస్తోంది. అటు బాంబుల మోతతో పాకిస్తాన్ దద్దరిల్లుతోంది. పాక్ ప్రధాన నగరాలను భారత్ టార్గెట్ చేసింది. కరాచీ, ఇస్లామాబాద్, లాహెూర్, సియాల్ కోట్, బహవల్ పూర్, పెషావర్ లో డ్రోన్లతో బాంబుల వర్షం కురిపిస్తోంది భారత్. ఇండియన్ నేవీ దెబ్బకు పాక్ ఉక్కిరిబిక్కిరి అయిపోయింది. పాకిస్తాన్ బరి తెగించింది. ఓవైపు సరిహద్దు గ్రామాల్లో కాల్పులు జరుపుతున్న పాక్.. అనూహ్యంగా గురువారం రాత్రి భారత్ పై దాడులకు తెగబడింది. జమ్మూలోని ఎయిర్ పోర్ట్ సహా అనేక ప్రదేశాలపై మిస్సైల్స్, డ్రోన్లతో దాడి చేసింది. గురువారం రాత్రి అంతర్జాతీయ సరిహద్దు మీదుగా జమ్మూపై రాకెట్లు ప్రయోగించింది. వెంటనే భారత ఆర్మీ అలర్ట్ అయ్యింది. ప్రతిస్పందనగా భారత ఫైటర్ జెట్లు దూసు కెళ్లాయి. భారత్ తన వైమా నిక రక్షణ వ్యవస్థలను యాక్టివేట్ చేసింది. ఇది వచ్చే రాకెట్లను విజయ వంతంగా అడ్డుకుంది. పాక్ డ్రోన్లు, జెట్లు, మిస్సైల్స్ ను భారత్ కూల్చేసింది. గురువారం సాయంత్రం జమ్మూ కాశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, పూంచ్, సాంబా, ఉరి జిల్లాల్లో నియంత్రణ రేఖ వెంబడి పాకిస్తాన్ దళాలు కవ్వింపు చర్యలకు దిగా యి.జమ్మూ కాశ్మీర్‌లోని అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న జమ్మూ, పఠాన్‌కోట్, ఉ ధంపూర్ సైనిక స్థావరాలను పాక్ లక్ష్యంగా చేసుకుంది. క్షిపణులు, డ్రోన్‌లను ప్రయోగించింది. అయితే భారత్ పాక్ దాడులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. పాక్ మిస్సై ల్స్, డ్రోన్లను కూల్చేసిం ది.పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉ గ్ర వాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించిన 48 గంటలలోపు పాకిస్తాన్ భారత్ పై దాడులకు దిగింది.

## అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు మంత్రి పొంగులేటి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమా చార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రకటించారు.ప్రెస్ అకాడమీ భవనాన్ని ఈ నెలాఖరులోగా ప్రారం భిస్తామని, మంత్రి అన్నారు. వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు నెలవారీగా పెన్షన్, తీవ్ర అనారోగ్యం, ప్రమాదాలకు గురై వృత్తి నిర్వహించలేని స్థితిలో ఉన్న జర్నలిస్టులకు శుక్రవారం నాంపల్లి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాటి ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రెస్ అకాడమీ భవనానికి మరమ్మతులు పూర్తి చేయించి ఈ నెలా ఖరులో ప్రారంభిస్తామని తెలిపారు. మండల, నియోజకవర్గ స్థాయిలో పని చేస్తున్న జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొంది స్తామని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేదలైన జర్నలిస్టులకు, అలాగే వృత్తి నిర్వహణలో చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. విడతల వారీగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.42.00 కోట్లను



ఫిక్స్?డ్? డిపాజిట్ చేసి, దానిపై వచ్చే వడ్డీని జర్నలిస్టుల సంక్షేమం కోసం అకాడమీ ఖర్చు పెడుతుందన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి ఫిక్స్ డ్ డిపాజిట్ పై వచ్చిన వడ్డీ ఆధారంగా ఇప్పటివరకు రూ.22 కోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, జర్నలిస్టుల సంక్షేమానికి నిధులను పెంచాలని విజ్ఞప్తి చేశారు.

## యుద్ధం చేయడానికైనా సిద్ధం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ పరిస్థితులు నెల కొన్న వేళ దీనిపై తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పందించారు. ఇవాళ ఆయ న మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తాను 16 ఏళ్లకే డిఫెన్స్‌లోకి వెళ్లానని తెలిపారు. 1982లో మిగ్ 21 ఫైటర్ ఫైలట్‌గా పని చేశానని చెప్పారు. ఆ తర్వాత మిగ్ 23 అత్యాధునిక ఫ్లైట్ పైలట్‌గా పని చేశా. శబ్ద వేగానికి 2.5 రేట్లు ఎక్కువ వేగంతో మిగ్ 23 దూసుకెళ్తుంది. చాలా చిన్న వయస్సులో 20 ఏళ్లకే ఫైటర్ పైలట్ గా పని చేశా. కశ్మీర్ విషయంలో ఒక కీలక చర్య జరిగితే తప్ప రెండు దేశాల మధ్య సమస్య పరిష్కారం కాదు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను ఇండియా పరం చేస్తే తప్ప ఈ సమస్య పరిష్కారం కాదని నా వ్యక్తిగత అభిప్రాయం. పాకిస్థాన్ జమ్మూపై చేసిన దాడికి ఇండియన్ ఆర్మీ ప్రతిదాడి చేయడం సరైన చర్య. యుద్ధం కొనసాగితే పాకిస్థాన్ పతనం అవుతుంది. మూడో దేశం ఏదీ కూడా యుద్ధం చేయడానికి ముందుకు రాకపోవచ్చు. మా లాంటి మాజీ సైనికుల సేవలు అవసరమని పిలుపు వస్తే.. నేను వెళ్లడానికి సిద్ధం అని చెప్పారు. ఏప్రిల్ 22న పాకిస్థాన్ ప్రేరేపిత చర్య చాలా దుర్మార్గం. మతం పేరు అడిగి చంపారు. ఈ ఘటనపై కశ్మీర్ సహా దేశమంతా ఏకతాటిపైకి వచ్చి ఖండించింది. టీఆర్ఎఫ్ అనేది లష్కరే తోయిబాకు అనుబంధ సంస్థ. పాకిస్థాన్ నిర్వాకా నికి దీటుగా బుద్ధి చెప్పడం సరైన చర్య. ఆపరేషన్ సిందూర్‌లో రాఫెల్



యుద్ధ విమానాలు, కామికసేన్ డ్రోన్ లు పనిచేశాయి. భారత్ బోర్డర్ నుంచే రాఫెల్ యుద్ధ విమానాలు పని చేశాయి. రాఫెల్ విమానాలు వాళ్ల ఆర్మీ కూల్చివేసిందని పాక్ చెబుతున్న విషయం అబద్ధం. ఎందుకంటే.. రాఫెల్ బోర్డర్ దాటలేదు. పాక్.. ఇప్పుడు విచిత్రమైన పరిస్థితిలో ఉంది. పాక్‌లో అంతర్గత కుమ్ము లాటలు ఉన్నాయి. పాక్ సృష్టించిన ఉగ్రవాదులే ఆ దేశానికి ప్రాణ సంకటంగా మారారు. యుద్ధం చేయడం మన ఉద్దేశం కాదు. కేవలం టెర్రరిస్ట్ క్యాంపులను మాత్రమే సైన్యం కొట్టేసింది. పాకిస్థాన్ తీవ్ర ఇబ్బందుల్లో ఉంది. పేరుకు ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ పాక్ ఆర్మీ మాత్రమే పాక్‌ను నడిపి స్తుంది,అని చెప్పారు.






## పాక్ కాల్పుల్లో వీర జవాన్ మురళి నాయక్ మృతి!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

భారత్, పాక్ దేశాల మధ్య భీకర యుద్ధం కొనసాగు తోంది. దేశ సరిహద్దు ప్రాంతాల్లో పాకిస్థాన్ సైన్యం దాడులకు పాల్పడుతుం డగా.. భారత సైన్యం దీటు గా తిప్పికొడుతోంది. ఈ క్రమంలో జమ్మూకాశ్మీర్‌లో పాక్ జరిపిన కాల్పుల్లో తెలుగు జవాన్ వీర మరణం పొందారు. మృతి చెందిన జవాన్‌ను మురళీనాయక్‌గా గుర్తిం చారు. ఇతడి స్వస్థలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా గోరంట్ల మండలానికి చెందిన కల్లి తండా. రేపు స్వగ్రామానికి వీర జవాన్ పార్థివ దేహం రానున్నట్లు సమాచారం. తల్లిదండ్రులకు మురళి నాయక్,ఏకైక సంతానం. ఇక సోమందేపల్లిలోని విజ్ఞాన్ స్కూల్ విద్యా వ్యాసం చేసిన వీర జవాన్.. 2022లో ఇండియన్ ఆర్మీలో చేరాడు. నాసిక్‌లో శిక్షణ పొంది, జమ్మూ కాశ్మీర్‌లో విధులు నిర్వహించి తిరిగి పంజాబ్ కు ట్రాన్సర్ అయ్యాడు. పంజాబ్‌లో పనిచేస్తుం డగా.. భారత్-పాక్ ఉ ద్రిక్త తల నేపథ్యంలో రెండు రోజుల క్రితం పంజాబ్ నుంచి జమ్మూకు విధుల నిమిత్తం వెళ్లాడు. అక్కడ పాక్ కాల్పుల్లో వీరమరణం పొందాడు.

## కరాచీ ఓడరేవుపై భారత్ దాడి!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

త్రివిధ దళాధిపతులతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈరోజు సమావేశమయ్యా రు. భారత్-పాక్ ఉద్రిక్తతల దృష్ట్యా వారితో చర్చలు జరుపుతున్నారు. పాకిస్థాన్ షెల్లింగ్, సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులను రక్షణ మంత్రి సమీక్షిస్తున్నారు.

50 పాక్ డ్రోన్లను కూల్చేసిన భారత్?

ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ ప్రయోగించిన 50కి పైగా డ్రోన్ల ను భారత్ కూల్చేసినట్లు సమాచారం. సాంబా, ఉధంపూర్, జమ్ము, నగ్రోటా, అఖ్నూర్, పఠాన్‌కోట్ ప్రాంతాల్లో పాక్ డ్రోన్లను ప్రయోగించగా, వాటిని ఇండియన్ ఆర్మీ సమర్థవంతంగా ఎదుర్కొని కూల్చేవేసింది.

భారత దెబ్బ మామూలుగా లేదు పాక్‌ను కోలుకోలేని దెబ్బ కొట్టిన భారత్

పాకిస్తాన్‌లో 7 కీలక ప్రాం తాలపై ఈరోజు తెల్లవారు జామున దాడులకు దిగింది భారత్. కరాచీ, ఇస్లామా బాద్, పెషావర్, లాహెూర్ లపై పెద్ద ఎత్తున దాడులు చేసింది. ఇందులో కరాచీ టార్గెట్‌గా ప్రత్యేక వ్యూహం తో దాడులు చేసింది. మన ఆర్మీ చేసిన అటాక్స్ కరాచీ ఓడరేవును తాకాయి. కరాచీని ప్రత్యేకంగా టార్గెట్‌గా చేయడం వెనుక పెద్ద వ్యూహం ఉంది.

పాకిస్తాన్ నేవీ ప్రధాన కార్యాలయం కరాచీలోనే ఉంది. పాకిస్తాన్‌లో అత్యంత కీలకమైన సీ పోర్ట్ కూడా ఇక్కడే ఉ ంది. అందుకే పాకిస్తాన్‌కు గుండెకాయ లాంటి ప్రాంతాలను




భారత్ టార్గెట్ చేసింది.ఇప్పుడే కాదు 1971లోనూ కరాచీ టార్గెట్‌గా దాడులు జరిగాయి. 1971 డిసెంబర్ 4న అత్యంత సాహసోపేతమైన దాడులకు దిగింది భారత్, దీన్ని ఆపరేషన్ ట్రైడెంట్ అంటారు. అప్పట్లో INS నిపట్, INS నిర్ఘాత్ క్షిపణి పడవలను ఉపయోగించి చమురు నిల్వలపై దాడులు చేసింది భారత్. ఈ క్రమంలోనే డిసెంబర్ 4న నేవీ డేగా జరుపు తుంది భారత్. 1971 తర్వాత కరాచీపై భారత్ మళ్లీ ఇప్పుడే దాడి చేసింది.

## ఉద్యోగుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మీ 9**

ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా మొదటి తేదీన జీతాలు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్నాం ఉద్యోగులకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. చర్చల ద్వారా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకుందాం.

## మేము జోక్యం చేసుకోం : అమెరికా ఉపాధ్యక్షులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** న్యూయార్క్ : భారత్, పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్న తరుణంలో ఆ విషయంలో తాము జోక్యం చేసుకోవాలనుకోవడం లేదని అమెరికా పేర్కొంది. ప్రాథమికంగా అది తమ పని కాదని వ్యాఖ్యానించింది. గురువారం ఒక టివి ఇంటర్వ్యూలో అమెరికా ఉపాధ్యక్షులు జెడి వాన్స్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. భారత్, పాకిస్తాన్‌లను అమెరికా నియంత్రించలేదన్నారు. అయితే ఆ రెండు దేశాలు ఉద్రిక్తతలను తగ్గించుకునేలా తాము ప్రోత్సహించగలమని చెప్పుకొచ్చారు. అణ్వాయుధ దేశాలు ఎప్పుడైనా ఢ కొంటే, ప్రధాన ఘర్షణగా మారితే తాము కూడా ఆందోళన చెందుతామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు చల్లారాలని అమెరికా కోరుకుంటోందని, ఈ మేరకు అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, విదేశాంగ మంత్రి మార్క్ రూబియో చేసిన ప్రకటనలను వాన్స్ ఉదహరించారు.

# 2022లో అగ్నివీర్ లో పోస్టింగ్.. ఆపరేషన్ సింధూర్ లో మరణం



**నివాస్ న్యూస్ ప్రతినిధి.**

ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లా కు చెందిన జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు. గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండాకు చెందిన మురళీనాయక్ మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు ఆర్మీ నుంచి సమాచారం అందింది. సరిహద్దులో చొరబాటు దారుల కాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. 2022లో అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరిన మురళీనాయక్.. రెండు రోజుల క్రితం వరకు నాసిక్‌లో విధులు నిర్వర్తించారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయన్ను నాసిక్ నుంచి జమ్మూకశ్మీర్‌కు పిలిపించారు. ఈ తెల్లవారుజామున చొరబాటు దారుల కాల్పుల్లో మురళీనాయక్ మరణించారు.

# ఓ.ఆర్.యస్. పౌడర్ ప్యాకెట్స్ పంపిణీ




**నివాస్ న్యూస్ ప్రతినిధి (పాల్వంచ):**

భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు శుక్రవారం సాయంత్రం ట్రాఫిక్ సిబ్బంది కి కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ భద్రాచలం తరపున ఓ.ఆర్.యస్. ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ ఎండాకాలంలో వడగాలులు నుండి దప్పిక నుండి రక్షణ కొరకు30 లీటర్లకు సరిపడా ఓ.ఆర్.యస్.పౌడర్ ప్యాకెట్స్ పంపిణీ రత్న ఫార్మానాగబాబు సహకారం తో చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారి సి. హెచ్.సంపత్ కుమార్ ట్రాఫిక్ ఎస్.ఐ తిరుపతి మరియు పట్టణ కెమిస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కే షాకిచ్చిన భారత్నీ అవసరం మాకు లేదంటూ



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

భారతదేశం ,పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి.ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం కనిపిస్తోంది. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్థాన్‌లో ఉన్న ఉగ్రవాదుల స్థావరాలపై భారత్ ఆర్మీ దాడి చేసింది. ఈ దాడిలో పలువురు ఉగ్రవాదులు హతమయ్యారు.అటు పాకిస్థాన్ సైతం భారత్‌పై దాడి చేస్తోంది. ఇండియా దాడి చేయడంతో పాక్ పగతో రగిలిపోతుంది.సరిహద్దు ప్రాంతాల్లో పాక్ సామాన్య ప్రజలపై కాల్పులకు తెగపడుతుంది. ఈ దాడి 15 మంది భారత పౌరులు మరణించారు. 150 మందికి పైగా గాయాలయ్యాయి. భారత్ సైతం పాక్‌కు గట్టిగానే బుద్ధి చెబుతోంది. ఈ సమయంలో, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, తనదైన శైలిలో, ఇరు దేశాల మధ్య మధ్యవర్తిత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అయితే, ఈ ప్రతిపాదనను భారత్ సున్నితంగా తిరస్కరించింది. భారతదేశం స్పష్టంగా తన వైఖరిని తెలియజేసింది: పాకిస్తాన్‌తో ఉన్న సమస్యలు ద్వైపాక్షికమైనవి. వాటిని ఇరు దేశాలు మాత్రమే చర్చల ద్వారా పరిష్కరించుకోవాలి. ఈ విషయంలో మూడవ పక్షం జోక్యం అవసరం లేదని భారత్ ఖరాఖండిగా చెప్పింది.భారతదేశం ఎల్లప్పుడూ పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక చర్చలకు సిద్ధంగా ఉంది. అయితే, ఉగ్రవాదం మరియు సరిహద్దు సమస్యలపై నిర్మాణాత్మక చర్చలు జరగాలంటే, పాకిస్తాన్ ముందుగా ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపాలని భారత్ తేల్చి చెప్పింది. భారతదేశం తన సార్వభౌమాధికారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. అంతర్జాతీయ వేదికలపై తన సమస్యలను పరిష్కరించుకునే సామర్థ్యం భారత్‌కు ఉందని స్పష్టం చేసింది. భారతదేశం అమెరికా, రష్యా, ఫ్రాన్స్ వంటి దేశాలతో బలమైన వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ఈ దేశాల నుండి కూడా భారత్ కు మద్దతు లభించింది. భారతదేశం యొక్క ఈ సున్నితమైన, కానీ దృఢమైన స్పందన, అంతర్జాతీయ వేదికలపై దాని స్థిరమైన విధానాన్ని ప్రతిబింబిస్తుంది. భారతదేశం తన సమస్యలను తానే పరిష్కరించుకోగలదని, మూడవ పక్షం జోక్యం అవసరం లేదని నమ్మకంగా తెలియజేసింది.

# ఐటిడిఎ భద్రాచలం ఏసియంఓ గా కీసరి రమేష్ నియామకం

**ఉత్తర్వులను అందజేసిన ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్**



**నివాస్ న్యూస్ భద్రాచలం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటిడిఎ భద్రాచలం ఏసియంఓ గా కీసరి రమేష్ ను నియామకం చేస్తూ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్ ఉత్తర్వులు అందజేసారు. ఈ మేరకు నూతనంగా నియామకమైన కీసరి .రమేష్ ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఎఎస్ మరియు డిడి ట్రైబల్ వెల్ఫేర్ లకు మర్యాద పూర్వకంగా కలిశారు.. గిరిజన విద్యాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పిఓ, (డిడి ట్రైబల్ వెల్ఫేర్) గార్లకు ధన్యావాదాలు తెలిపారు

# 5.లక్షల విలువ గల. ఎల్ఓసి. బాధితుడికి అందజేసిన ఎమ్మెల్యే



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే నివాసంలో ఉట్కూరు మండలం పగిడిమర్రి గ్రామానికి చెందిన ఆశాబి కి వైద్య ఖర్చులు నిమిత్తం ఐదు లక్షల రూపాయల ఎల్ ఓ సి.ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేసిన మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఓబ్లాపూర్ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యు.ఐ రవి, తిప్రస్ పల్లి నరసిహ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం**

ఎం పి యు పి ఎస్ రుద్ర సముద్రం బడిబాట కార్యక్రమంలో.ఈరోజు గ్రామంలో బడి బాట కార్యక్రమంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయము దగ్గర విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు పీటీఏమ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , కుమార్ ప్రహ్లాద్ , అంజనేయులు .. ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచు లక్ష్మి - శ్రీనివాస్ గౌడ్, పాఠశాల చైర్మన్ శ్రీమతి శివలీల ..మరియు విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బడి ఈడు పిల్లలని ఇద్దరూ పిల్లలని గుర్తించడం జరిగింది.గ్రామ పెద్దలతో అలాగే విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాలలో విద్యార్థుల నమోదు గురించి చర్చించడం జరిగింది. కనుక గ్రామస్తులు పాఠశాల అప్గ్రేడషన్ విషయము మా గ్రామంలో 8వ తరగతి వరకు వున్న 9వతరగతి మరియు 10వ తరగతి వరకు గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలను అడగడం జరిగినది. గ్రామ పెద్దలు ,తల్లిదండ్రులు అందరూ తప్పకుండా మాకు ఈ సంవత్సరం చేయండి మరియు తరువాత,10వ తరగతి చెయ్యండి అంటూ ఆర్థికపరంగా సహకరించి.. విద్యార్థులకు అప్గ్రడేషన్ సౌకర్యం కల్పించగలరని అని మా గ్రామ తరఫున మేము ఉపాధ్యాయులునీ కోరుతున్నాము. వారు సానుకూలంగా స్పందించారు. ప్రతి శుక్రవారం రుద్ర సముద్రం గ్రామంలో పేటీఎం నిర్వహించి విద్యార్థుల సంఖ్యను పెంచడానికి అందరూ సహకరించాలని గ్రామస్తులను కోరుతునము,కనుక ప్రభుత్వ విద్యార్థులకు కల్పించే ఉచిత విద్యను మరియు పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫాంలు నోటు పుస్తకాలు అదేవిధం ఉచిత విద్య అందించడం జరుగుతుంది కాబట్టి విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్థులు విద్యార్థులను కచ్చితంగా ప్రభుత్వం పాఠశాలల్లో చదువుకోవడం చూపండి చేర్పించ0డి

# భారత్ మాత గొప్ప కుమారుడు వీర శిరోమని ఘనంగాసూర్య జయంతి

యుపి/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9భారతమాత గొప్ప కుమారుడు, జాతీయ హీరో, వీర శిరోమణి మహారాణా ప్రతాప్ 'హిందూ సూర్య' పవిత్ర జయంతి సందర్భంగా ఈరోజు లక్నోలోని యూపీ సీఎం యోగీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తన దేశం మరియు ధర్మం కోసం ఆయన చేసిన త్యాగం మరియు నిస్వార్థత ప్రస్తుత మరియు భవిష్యత్ తరాలకు ఎల్లప్పుడూ ప్రేరణగా నిలుస్తాయి. ఆయన పవిత్ర పాదాలకు కోటి వందనాలు!

భారతదేశం గెలిచింది మరియు విజయం సాధిస్తూనే ఉంటుంది.



# ఆసుపత్రి నిర్మాణ స్థలము పర్యవేక్షించిన..ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మాణం అవుతున్న 150 పడకల ఆసుపత్రి పనులను పర్యవేక్షిస్తున్న మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఇట్టి కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే తో పాటు మక్తల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రవికుమార్, కట్ట సురేష్ గుప్తా, కోళ్ల వెంకటేష్, వాకిటి శ్యామ్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్ ,వాకిటి శ్యామ్, కావలి తాయప్ప, వర్క్ ఆంజనేయులు, శాలంబిన్ ఉమర్ , రంజిత్ రెడ్డి , సుకన్య శేఖర్,ల్యాబ్ మూర్తి, హెూటల్ కొండయ్య, హాసమోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యఆరోగ్యశాఖ అధికారి డా.సి.ఉమ గౌరి,జిల్లా కోఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ డా. సునిత కలిసి మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సమన్వయ సమావేశం......



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మే,09 నివాస్ న్యూస్ ప్రతినిధి:- వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.సి.ఉమ గౌరి, జిల్లా కోఆర్డినేటర్ హెల్త్ సర్వీసెస్ డా. సునిత కలిసి మేడ్చల్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య సేవల మెరుగుదల, తక్కువ సమయంలో అత్యవసర చికిత్స అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సిబ్బందికి నిబంధనలపై అవగాహన పెంపొందించేందుకు శిక్షణ కార్యక్రమాల గురించి చర్చించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు మెరుగైన సేవలు, పిల్లల టీకా కార్యక్రమాలపై మరింత దృష్టి పెట్టాలనేది సమావేశ ముఖ్యాంశం. సమావేశంలో వైద్య సిబ్బంది సమస్యలు, వీలైన పరిష్కార మార్గాలు కూడా చర్చించబడ్డాయి డా. సి. ఉమ గౌరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో పని చేయాలని, జిల్లా ఆరోగ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేయడానికి ప్రతీ వైద్య సిబ్బంది తమ పాత్రను నిబద్ధతతో నెరవేర్చాలని సూచించారు.

# ఇక మాటల్లేవ్! యుద్ధమే?



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

మరో మహా భారతం !

ఒకటా ? రెండా ?

వరుస అవమానాలు .. అన్యాయాలు ..

ఇంటికి నిప్పు పెట్టారు .. నిండు సభలో ఘోరంగా అవమానించారు .. రాజ్యం లాగేసుకున్నారు ..అడవుల పాలు చేసారు ..అయినా పాండవులు కయ్యానికి కాలు దువ్వలేదు . రాయబారాలు పంపారు .. యుద్ధం వద్దు .. కనీసం అయిదు ఊళ్ళు ఇవ్వు అన్నారు. పోయేకాలం దాపురించిన వాడు మంచి వారి మాటలు వినడు . చివరకు యుద్ధం అనివార్యం అయ్యింది .18 రోజులు ..చివరకు మడుగులో దాక్కున్నాడు దుర్యోధనుడు ..నాశనాన్ని కొని తెచ్చుకొన్నాడు .

ఇదీ మహాభారత చరిత్ర

ఇక ఆధునిక చరిత్ర .

పాకిస్థాన్ .. ఒళ్లంతా విషం నింపుకున్నా మనుషులు

పుట్టుకే ద్వేష ప్రాతి పదికన ..మనుగడ మొత్తం ద్వేషం తో ..బ్రిటిష్ వాడి విభజించు పాలించు .. అనే సూత్రం .. ఆనాటి మన పాలకుల శాంతి కాముక విధానాలు .. ఏదైతేనేమి మత ద్వేషం తో దేశం పుట్టింది .భారతదేశంలో మా మతస్తులకు తావు లేదు అన్నారు ..ఇదో పెద్ద అబద్ధం అని ఇన్నాళ్ల చరిత్ర రుజువు చేసింది .అన్ని మతాలు కలిసి ఇక్కడ సహజీవనం చేసారు .. చేస్తున్నారు,చేస్తారు .

దేశం ఏర్పడింది .

అప్పటికైనా తమ పని తాము చూసుకొన్నారా?

జనాలకు తినడానికి గోధుమ పిండి దొరకని స్థితికి దేశాన్ని దిగజా ర్చారు .అదో ఫెయిల్డ్ స్టేట్ .విఫల రాజ్యం

నిజానికి రాజ్యం అనలేము .ఎవరికీ వారే యమునా తీరే..ఎన్నికైన ప్రభుత్వం నిలవదు .

మిలిటరీ నాయకులు టెర్రరిస్ట్ లు కలిసి రాజ్యా ధికారాన్ని పంచుకొన్న దేశం

ఇండియా పై పాక్ విజయం .

ఈ మాటలు .. ఒక్క క్రికెట్ చరిత్రలోనే సాధ్యం అయ్యింది .అదీ ఇమ్రాన్ ఖాన్ క్రికెట్ కెప్టెన్ గా వున్న ప్పుడు ..ఇమ్రాన్ ఖాన్ ఇప్పుడు ఎక్కడ ?

జైలులో ఈ ఒక్క ముక్క చాలు పాకిస్థాన్ పరిస్థితి అర్థం చేసుకోవడానికి .

ఇమ్రాన్ ఖాన్ శుద్ధ పూస అని చెప్పడం లేదు .

కానీ ఇమ్రాన్ ఖాన్ జైల్లో ఉండాల్సి వస్తే ఆ దేశంలో మొత్తం నాయకత్వం ఎప్పుడో ఉరికంబం ఎక్కివుండాలి .

అవునా ? కాదా?

ఒకటా ? రెండా ?

మన దేశం పై ఎన్ని అఘాయిత్యాలు ?

కాంగ్రెస్ .. జనతా పార్టీ .. నేషనల్ ఫ్రంట్ .. యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ డెమోక్రాటిక్ అలయన్స్ బీజేపీ

దేశాన్ని ఏలిన పార్టీలు పార్టీల కూటములు .

ఒక్క సారైనా మన దేశం నుంచి పాకిస్థాన్ కు వెళ్లి వారి పౌరులను చంపిన ఉదంతం ఉందా ?

వారి కుట్రలు .. కుతంత్రాలు ఎప్పుడైనా ఆగాయా?

కార్గిల్ .. ముంబై .. చివరాఖరికి పార్లమెంట్ పై దాడి .

ఒక పక్క తిండికి లేదు .. అప్పు పుట్టడం లేదు .. ఏమి చెయ్యాలి ?

అది ప్రజల కోసం పుట్టిన రాజ్యం కాదు . దాని అజెండా విధ్వంసం .

కాశ్మీర్ లోయలో పేర్లు అడిగి మరీ చంపేశారు .

అంటే .. ఇక మాటల్లేవ్ .. మాట్లాడుకోడాలు లేవు .

అయినా సింధూర పేరుతొ భారతదేశం కేవలం టెర్రరిస్ట్ క్యాంపుల పై దాడి చేసింది . అదీ మన దేశానికి చెంది న .. వారు ఆక్రమించుకున్న ప్రాంతంలోని టెర్రరిస్ట్ క్యాంపులపై .అసలు అది దేశం అయితే కదా?

మనకు ఒక ప్రభుత్వం ఉంది..అయినా అఖిల పక్షం ఏర్పాటు చేసారు ..

రాష్ట్రపతికి వివరించారు .

త్రివిధ దళాలు ప్రభుత్వ కమాండ్ మేర పని చేస్తున్నాయి .అక్కడ ఇదేమీ లేదు .

అదో అవ్యవస్థీకృత దొంగల గుంపు .. అంతే ..

మనం టెర్రరిస్ట్ ల పై దాడి చేస్తే .. వారు ప్రతిగా తొమ్మిది పట్టణాలపై దాడి కి యత్నించారు . ఇరవై దాక సామాన్య ప్రజలను పొట్టన పెట్టుకొన్నారు .

అదిగో అప్పుడు మొదలయ్యింది యుద్ధం .

నిన్న రాత్రి మొదలయి పోయింది మహా భారత యుద్ధం 18 రోజులు సాగింది .ఈ యుద్ధం ఎన్ని రోజులు సాగుతుందో చెప్పలేము ..కానీ ఒక్క రాత్రిలోనే చావు దెబ్బ తీసింది భారత్ .పాకిస్థాన్ సామాన్య ప్రజల్లో తిరుగుబాటు .. బలూచి స్తాన్ లో తిరుగుబాటు .. పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడి నే అరెస్ట్ చేసిన వారి ఆర్మీ .. వారి యుద్ధ విమానాల .. రాడార్ వ్యవస్థల కూల్చివేత .. ఇస్లామాబాద్ దాక .. కరాచీ దాక మన సైనిక వ్యవస్థల చేరిక ఇంకా చాలా చాలా శరవేగంతోజరిగిపోయాయి .ఈ రోజు ఎనిమిది గంటలకు మన ప్రభుతం అధికారికంగా చెప్పేదాకా వెయిట్ చేద్దాము

# సన్ రైజ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించిన యాజమాన్యం...




సంగారెడ్డి,మే 09,నివాస్ న్యూస్.... కలెక్టరేట్ పక్కన ఉన్న సన్ రైజ్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ స్వామిగౌడ్ పుట్టినరోజు పురస్కరించుకొని సన్ రైజ్ హాస్పిటల్ ఆవరణలో 10వ సారి రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా BRSనాయకులు చింత సాయినాథ్ పాల్గొని సన్ రైజ్ హాస్పిటల్ డాక్టర్ స్వామిగౌడ్ కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ హాస్పిటల్ ఆధ్వర్యంలో చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో సన్ రైజ్ హాస్పిటల్ డైరెక్టర్ సంతోష్ గౌడ్ డాక్టర్ మల్లిక రాములు గౌడ్ డాక్టర్ మహేష్ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ ప్రసన్న రాణి డాక్టర్ కృష్ణ మరియు సన్ రైజ్ హాస్పిటల్ వైద్యబృందం సిబ్బంది పాల్గొన్నారు...

# బి ఎల్ ఏ దెబ్బకు ప్రాణాలను కాపాడు కోవడానికి పారిపోయిన పాకిస్థాన్ సైన్యం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9

బలూచిస్తాన్‌లో మూడింట ఒక వంతును స్వాధీనం చేసుకున్నట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బి ఎల్ ఏ) ప్రకటించింది. పాకిస్తాన్ సైన్యం తన స్థావరాన్ని వదిలి పారిపోయిందని బి ఎల్ ఏ పేర్కొంది. ఆఫ్ఘనిస్తాన్-ఇరాన్ ఆనుకుని ఉన్న ప్రాంతాన్ని ఆక్రమించుకున్నట్లు బి ఎల్ ఏ పేర్కొంది. ఇంతలో, పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాలలో అత్యవసర పరిస్థితి లాంటి పరిస్థితి నెలకొంది. ప్రజలు తమ ఇళ్లలోనే ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బి ఎల్ ఏ) ఒక ప్రకటన విడుదల చేస్తూ, మస్తుంగ్, లఖిలలో పాకిస్తాన్ సైన్యంతోపాటు దాని మిత్రదేశాలపై ఆరు వేర్వేరు దాడులు నిర్వహించినట్లు బీఎల్ఏ తెలిపింది. ఈ దాడుల్లో, పాకిస్తాన్ సైన్యం, దాని నిఘా, కమ్యూనికేషన్ టవర్లను లక్ష్యంగా చేసుకుని రిమోట్-కంట్రోల్డ్ ఐ ఈ డిలు, ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్‌లు (ఐ ఈ డి) ఉపయోగించి దాడి చేసినట్లు తెలిపింది. గురువారం తెల్లవారుజామున 4 గంటలకు జమ్రాన్‌లోని ధాంగ్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆర్మీకి చెందిన లోడ్ డిస్పోజల్ స్క్వాడ్ (బి డి ఎస్) సైనికులను లక్ష్యంగా చేసుకున్నట్లు బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బి ఎల్ ఏ) తెలిపింది. బి ఎల్ ఏ ప్రకారం, ఒక సైనిక అధికారి అక్కడికక్కడే మరణించాడు. పాకిస్తాన్ ఆర్మీకి చెందిన అనేక స్థానాలపై అనేక గ్రెనేడ్లను విసిరిందని, అనేక మంది సైనికులను చంపామని బి ఎల్ ఏ. పేర్కొంది. బలూచ్ మెషిన్ మ్యాన్ ఇప్పటికే స్థానిక ప్రజలకు కీలక సూచనలు చేశారు. ఆక్రమణ దళాలకు, పాకిస్థాన్ ఆర్మీకి ఎటువంటి సహాయం అందించకుండా ఉండాలని స్పష్టం చేసింది. గతంలో పాకిస్తాన్ సైన్యం ఫ్రాంటియర్ కార్ప్స్ ప్రధాన కార్యాలయాన్ని సాయుధ వ్యక్తులు లక్ష్యంగా చేసుకున్నారు. క్వెట్టాలోని జంగల్ బాగ్‌లోని కాంబ్రానీ రోడ్డులోని పాకిస్తాన్ ఆర్మీ కెప్టెన్ సఫర్ ఖాన్ చెక్ పోస్ట్‌ను గుర్తు తెలియని వ్యక్తులు లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఆ తర్వాత అనేక పేలుళ్లు సంభవించాయి. గురువారం (మే 8) రాత్రి, పాకిస్తాన్ జమ్మూ, పఠాన్‌కోట్, ఉధంపూర్ సహా అనేక సైనిక స్థావరాలపై క్షిపణులు, డ్రోన్‌లతో దాడి చేయడానికి ప్రయత్నించింది. దీనిని భారత వైమానిక రక్షణ వ్యవస్థ భగ్నం చేసింది. దీని తరువాత, భారతదేశం ప్రతీకారం తీర్చుకుంది. ఇస్లామాబాద్, లాహోర్ నుంచి, కరాచీ వరకు ప్రతీకార చర్యలతో పాకిస్థాన్ గజగజ వణికిపోయింది.



గురువారం ఉదయం బలూచ్ వేర్పాటువాదుల దాడుల్లో 14 మంది పాకిస్థాన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. బలూచీస్థాన్ ప్రావిన్సుల్లోని బోలాన్, కేచ్ ప్రాంతాల్లో జరిగిన రెండు వేర్వేరు దాడులకు బలోచ్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించినట్లు ప్రకటించింది. రెండు వారాల కిందట ఇలాంటి ఘటనే చోటుచేసుకుంది. పాక్ సైనిక వాహనాన్ని బీఎల్ఏ ఐఏఈడీతో పేల్చేయడంతో 10 మంది ప్రాణాలు కోల్పోయారు. పాకిస్తాన్‌లో అత్యంత విలువైన సహజ వనరులు కలిగిన ప్రాంతమే బలూచిస్తాన్. పాక్ పాలకుల పక్షపాత వైఖరి కారణంగా దశాబ్దాల కిందటే బలూచిస్తాన్లో వేర్పాటువాదం వేళ్లూనుకుంది. పాక్ పాలకులు తమను ఆర్థికంగా, రాజకీయంగా అణచివేస్తున్నారనేది వేర్పాటువాదుల వాదన. ఈ నేపథ్యంలోనే బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీ పేరుతో ఏర్పాటైన దళం.. ఇటీవల పాక్ సైన్యంపై భారీ దాడులకు పాల్పడుతోంది. పాక్ ఇపుడు దుర్బలస్థితిలో ఉండడం బీఎల్ఏకు కలిసొచ్చింది. పాక్ నుంచి తాము విముక్తి పొందడానికి ఇంతకుమించిన తరుణం రాబోదని బీఎల్ఏ నాయకులు విశ్వసిస్తున్నట్లు సమాచారం. మొత్తంగా భారత్, బలూచిస్తాన్ దాడులతో పాక్ పరిస్థితి ముందు నుయ్యి.. వెనక గొయ్యి అన్నట్లు తయారైంది.

# తొమ్మిది నెలల క్రితమే వివాహంవిషాదంలో శ్రీధర్ కుటుంబం

కామారెడ్డి, జిల్లా నివాస్ న్యూస్ మే 9

కర్రెగుట్ట తండాలో జరిగి ల్యాండ్ మైన్ పేలుడులో కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రౌహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ (26) మృతి చెందాడు. శ్రీధర్ మరణవార్త తెలిసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. శ్రీధర్ మృతితో కుటుంబంలో, గ్రామంలో విషాధ ఛాయలు అలముకున్నాయి. నాలుగు సంవత్సరాల క్రితమే శ్రీధర్ ఉద్యోగంలో చేరాడు. శ్రీధర్‌కు తొమ్మిది నెలల క్రితమే శ్రీవాణితో వివాహం జరిగింది. ఇంతలోనే ఈ ఘటన జరగడంతో గ్రామంలో ప్రతీఒక్కరు కంటతడి పెడుతున్న పరిస్థితి. కాగా.. ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు, లంకపల్లి అడవుల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తున్న సమయంలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ పేలింది. ఈ పేలుడులో ముగ్గురు గ్రేహౌండ్స్ పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. ఈనెల 7న కూంబింగ్ కోసం పోలీసులు వెళ్లగా నిన్న (గురువారం) తెల్లవారుజామున ఈ పేలుడు సంభవించింది. తెలంగాణకు చెందిన ముగ్గురు గ్రౌహౌండ్స్ పోలీసులు అక్కడికిక్కడే మృతి చెందారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్‌కు చెందిన సందీప్, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌కు చెందిన పవన్ కళ్యాణ్, కామారెడ్డి జిల్లా పాల్వంచకు చెందిన శ్రీధర్ ఐఈడీ పేలుడులో ప్రాణాలు కోల్పోయారు. వెంటనే మృతదేహాలను ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగుకు తరలించి.. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో



వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అంతేకాకుండా ఈ పేలుడు అనంతరం భద్రతా దళాలకు మావోయిస్టులకు మధ్యం కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆర్ఎస్సై రణధీర్ గాయపడగా.. ఆయనను కూడా వెంటనే హైదరాబాద్‌కు తరలించి చికిత్స అందజేస్తున్నారు. మరణించిన కానిస్టేబుళ్ల మృతదేహాలకు పోస్టుమార్టం అనంతరం హనుమకొండ హెడ్‌క్వార్టర్స్‌కు తరలించారు. మరోవైపు ఈ పేలుడు అనంతరం కూబింగ్ నిర్వహిస్తున్న భద్రతా బలగాలను మావోయిస్టులు తారసపడటంతో ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేతలు హతమయ్యారు. ఎదురుకాల్పుల్లో ఎనిమిది మంది మావోయిస్టులు మరణించగా.. వారిలో మావోయిస్ట్ కేంద్ర కమిటీ సభ్యుడు చంద్రన్న, ఎస్.జెడ్.సీ.మెంబర్ బండి ప్రకాశ్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని ఇంకా పోలీసులు ధృవీకరించలేదు..

# భారత్ పై దాడికి గట్టి సమాధానమే ఉంటుంది జైశంకర్

న్యూఢిల్లీ/ఇండియా/హైదరాబాద్ నివాస్ న్యూస్, మే 9 (ఏ ఎన్ ఐ): 20వ ఇండియా-ఇరాన్ జాయింట్ కమిషన్ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తన ప్రారంభ వ్యాఖ్యల్లో, పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన అమానుష ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై సరిహద్దు దాటి దాడులు జరిగాయని అన్నారు. పరిస్థితిని మరింత ఉద్రిక్తం చేయాలని భారత్ కోరుకోవడం లేదని జైశంకర్ స్పష్టం చేశారు. కానీ, భారత్ పై ఏదైనా సైనిక దాడి జరిగితే, గట్టి ప్రతిఘటన ఉంటుందని ఆయన అన్నారు. “ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్ లో జరిగిన అమానుష ఉగ్రవాద దాడికి మే 7న సరిహద్దు దాటి ఉగ్రవాద స్థావరాలపై దాడి చేయడం ద్వారా మేము ప్రతిస్పందించాల్సి వచ్చింది. మా ప్రతిస్పందన లక్ష్యపూర్వకంగా మరియు మితంగా ఉంది” అని ఆయన అన్నారు. పహల్గాం ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా పాకిస్తాన్ మరియు పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ లో భారత సాయుధ దళాలు నిర్వహించిన ‘ఆపరేషన్ సింధూర్’ గురించి కూడా



ఆయన మాట్లాడారు, భారతదేశం యొక్క ప్రతిస్పందన “మితంగా మరియు లక్ష్యపూర్వకంగా” ఉందని పిలిచారు. భారత్ పై సైనిక దాడి జరిగితే “గట్టి ప్రతిఘటన” ఇస్తామని జైశంకర్ స్పష్టం చేశారు.

# రేపటి నుంచి హైదరాబాద్ లో అందాల పోటీలు! భారత్ పాక్ ఉద్రిక్తతలు అందాల పోటీలు వాయిదా వేస్తారా?

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9

ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ వేదికగా మారింది. 72వ మిస్ వరల్డ్ ఫెస్టివల్ రేపటి నుంచి ఈ నెల 31 వరకు జరగ నుంది. ఇందులో భాగంగా ఇప్పటివరకు 109 దేశాల నుండి అందాల భామలు నగరానికి చేరుకున్నారు. అయితే, భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత పరిస్థితుల నడుమ రాష్ట్రంలో నిర్వహించ తలపెట్టిన మిస్ వరల్డ్ పోటీలపై తీవ్ర ఉత్కంఠత మొదలైంది, మిస్ వరల్డ్ పోటీల నిర్వాహక సంస్థ తెలంగాణ ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్నట్టు తెలుస్తుంది.. ఇప్పటికే వివిధ దేశాల నుంచి వచ్చిన ముద్దుగుమ్మలకు ప్రభుత్వం గట్టి కట్టుదిట్ట మైన భద్రత ఏర్పాట్లు చేసింది.. కాగా ఇతర దేశాల నుండి మరికొంతమంది పోటీదారులు ఇంకా వచ్చే అవకాశముంది. రేపటి లోగా మొత్తం అభ్యర్థులు నగరానికి చేరుకోనున్నారు. ఇక భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న నందిని గుప్తాతో పాటు. అథెన్నా క్రాస్బీ అమెరికా, ఎమ్మా మోరిసన్ కెనడా, వాలేరియా కాన్యావో వెని జులా వంటి ప్రతినిధులు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. అమెరికా, దక్షిణాఫ్రికా, వెనిజులా వంటి ప్రముఖ దేశాలతో పాటు గ్వాడలూప్, గిబ్రా ల్టర్, మార్టినిక్, క్యురాకావ్ వంటి చిన్న దేశాల నుంచి కూడా ప్రతినిధులు పాల్గొనడం విశేషం. విద్యార్థులు, డాక్టర్లు, న్యాయవాదులు, సామా జిక వేత్తలు, కళాకారులు, ఉద్యమకారులుగా ఉన్న పోటీదారులు తమ దేశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక పోటీల్లో పాల్గొనే పోటీదారులు దాదాపు నెల రోజులపాటు తెలంగాణ రాష్ట్రంలోని పర్యాటక, సాంస్కృతిక, వైద్య, చేనేత, ఆవిష్కరణ కేంద్రాలను సందర్శించను న్నారు. గత ఏడాది ముంబయిలో మిస్ వరల్డ్ ఈవెంట్ జరగగా.. ఈ ఏడాది మే 31న



హైదరాబాద్ లోని హైటెక్స్ వేదికగా గ్రాండ్ ఫినాలే జరగనుంది. మిస్ వరల్డ్ పోటీలను వరుసగా రెండేళ్ల పాటు భారత్ లో నిర్వహించడం తొలిసారి. ఈ అరుదైన గౌరవం దేశానికి మాత్రమే కాదు.. ముఖ్యంగా తెలంగాణకు కూడా విశ్వవేదికపై విశిష్ట గుర్తింపునిస్తుంది.

# భారత్ సరిహద్దు రాష్ట్రాల్లో హై అలర్ట్!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9

భారత్-పాక్ మధ్య ఉద్రి క్తతలు మరింత ముదు రుతున్న వేళ సరిహద్దు రాష్ట్రాలు అప్రమత్తమ య్యాయి. సరిహద్దు జిల్లాల్లో ఇప్పటికే విద్యుత్ సరఫరా నిలిపివేశాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాసంస్థలు మూసివేశారు. పోలీసుల, ఇతర అధి కారుల సెలవులను రద్దు చేశారు. ముఖ్యంగా జమ్మూకశ్మీర్‌తో సహా పంజాబ్, హరియాణా, రాజస్థాన్, ఢిల్లీ, గుజరాత్, పశ్చిమ బెంగాల్, బిహార్ రాష్ట్రాలు ముందు జాగ్రత్త చర్యలకు ఉపక్రమించాయి. పంజాబ్ సర్కాక్? అక్కడి పోలీసు సిబ్బంది సెలవులు రద్దు చేసింది. సరిహద్దు లోని 6 జిల్లాల పరిధిలో పాఠశాలలు, విద్యాసంస్థలు మూసివేస్తున్నట్లు ప్రకటిం చింది. ఫిరోజ్‌పూర్, పఠాన్ కోట్, ఫజిల్కా, అమృత్ సర్, గుర్‌దాస్‌పూర్, తర్న్ తరన్ జిల్లాల్లో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అన్ని పాఠశాలలు మూసివేయనున్నట్లు తెలిపింది. దీంతో పాటు చండీగఢ్ సహా అనేక జిల్లాల్లో విద్యు త్ సరఫరా నిలిపివేశారు. ఉద్రిక్తతల వేళ చాలా అప్రమత్తంగా ఉన్నామని పంజాబ్ మంత్రి అమన్ అరోరా వెల్లడించారు .హరియాణాలోనూ పోలీసు సిబ్బంది సహా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసే ఉద్యోగుల సెలవులను రద్దు చేశారు. వారు పనిచేస్తున్న ప్రాంతాల్లోనే ఉండాలని అన్ని జిల్లాల సివిల్ సర్జన్ల కు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా కేంద్రాన్ని వీడి వెళ్లవద్దని స్పష్టం చేశారు. దిల్లీ సర్కార్? కూడా ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. అత్యవసర పరిస్థితులు నెలకొనే అవకాశమున్న వేళ, తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఏ అధికారికీ సెలవులు ఇవ్వద్దని ఆదేశాలు జారీ చేసింది. ఎమర్జెన్సీ పరిస్థితులు ఏర్పడితే సంసిద్ధత కోసం ఆయా విభాగాల అధికారులతో సమీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. పంజాబ్ సరిహద్దు కలిగిన హిమాచల్ ప్రదేశ్‌లోనూ హై అలర్ట్ ప్రకటించారు. హమీ ర్‌పుర్, ఉనా, బిలాస్‌పుర్ సహా సరిహద్దు జిల్లాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. బాబా బాలక్‌నాథ్, మాతా చింత్‌పుర్నీ, మాతా నైనా దేవీ వంటి ప్రముఖ దేవాలయాల్లోనూ తనిఖీలు ముమ్మరం చేశారు. రాజస్థాన్



గవర్నమెంట్? కూడా పోలీసుల, ఇతర శాఖల ఉద్యోగుల సెలవుల ను రద్దు చేసింది. 5 సరి హద్దు జిల్లాల్లోని స్కూళ్లను మూసివేసింది. పశ్చిమ రాజస్థాన్‌లోని సరిహద్దు జిల్లాల్లో విద్యుత్? సరఫరా నిలిపివేసింది. బార్మర్, జైసల్మేర్, జోధ్‌పుర్ సహా పలు జిల్లాల్లో రాత్రి 9 నుంచి ఉదయం వరకు బ్లాక్‌అవుట్ అమలు చేస్తున్నారు. ప్రజలు ఇళ్లలో లైట్లను ఆపేయాలని పోలీసులు సూచించారు. మే 10వ తేదీ వరకు బిక నెర్, అజ్మీర్‌లోని కిషన్‌గఢ్, జోధ్‌పుర్ ఎయిర్‌పోర్టుల్లో విమాన సేవలు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించా రు. గుజరాత్ తీర ప్రాంతం లోనూ భద్రతను కట్టుదిట్టం చేశారు. పోలీసు సిబ్బంది సెలవులు రద్దు చేయడం తోపాటు, సెలవుల్లో ఉన్న వారిని తక్షణమే విధుల్లో చేరాలని ఆదేశించారు. గుజరాత్‌కు భూ, సముద్ర సరిహద్దు ఉంది. రాజ్‌కోట్ రేంజ్, జామ్‌నగర్, మోర్బీ, దేవ్‌భూమి, ద్వారక జిల్లాలకు తీర ప్రాంతం ఉంది. గ్రామాల్లో పోలీసు గస్తీ పెంచిన అధికారులు, ఏమైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే తెలియజేయాలని గ్రామ ప్రజలు, సర్పంచ్‌లకు సూచించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కూడా అప్రమత్తమైంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సెలవులు రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే సెలవులో ఉన్నవారు వెంటనే తిరిగి విధుల్లో చేరాలని ఆదేశించింది. బిహార్ ప్రభుత్వం కూడా ఇదే తరహా చర్యలు తీసుకుంది

# కర్రే గుట్టల్లో ఆరు నెలల పాటు కాల్పుల విరమణ?

చత్తీస్ ఘడ్ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9

తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంలో మావోయి స్టుల స్థావరాల గుర్తింపు లక్ష్యంగా భద్రతా బలగాలు ముందుకు సాగుతున్నా యి. ఆపరేషన్ కగార్‌లో భాగంగా అడవుల్లో జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులకు పెట్టని కోటలాగా కర్రెగుట్టలు ప్రాంతం ఉంది. 145 ఎకరాల విస్తీర్ణం ఉన్న కర్రెగుట్టలను భద్రతా బలగా లు ముట్టడించి భీకరకాల్పు లు జరుపుతున్నాయి. ఈ క్రమంలో గడిచిన రెండు రోజుల్లోనే భద్రతాబలగాల కాల్పుల్లో భారీ సంఖ్యలో మావోలు హతమయ్యారు. కర్రెగుట్టల్లో జరుగుతున్న భీకరకాల్పులపై ప్రజాస్వా మ్య వాదులు, పౌరహక్కు ల సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. కర్రెగుట్టల నుంచి భద్రతాబలగాలు వెనక్కి రావాలని, శాంతి చర్చలు జరపాలని కోరుతున్నాయి. అయినప్పటికీ ఆపరేషన్ కగార్ మాత్రం కొనసాగు తోంది. ఈ క్రమంలో మావో యిస్టు పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆరు నెలల పాటు కాల్పులు విర మిస్తున్నామని, తెలిపింది. కర్రెగుట్టల్లో భద్రతా బలగా లు కూంబింగ్ ముమ్మరం చేసిన వేళ మావోయిస్టు పార్టీ కీలక నిర్ణయం తీసు కుంది. ఆరు నెలల పాటు కాల్పులు విరమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ అగ్రనేత జగన్ పేరిట లేఖ విడుదలైంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, ప్రజా సంఘాలు, మెజార్టీ రాజకీయ పార్టీలు మావోయిస్టు పార్టీకి, ప్రభు త్వానికి నడుమ శాంతి చర్చలు జరగాలనే డిమాండ్ ను ప్రముఖంగా చేస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మా నుండి ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తున్నామని ప్రకటిస్తున్నట్లు ఆ లేఖలో పేర్కొన్నారు.



# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి బ్యూరో : గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. తాగునీరు, విద్య, వైద్యం వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని 9 ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులు, లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులతో విజయవాడలోని గిరిజన సంక్షేమశాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జూన్ నాటికి అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇందుకు రూ.156 కోట్లు మంజూరు చేసి, పనులు ప్రారంభించామన్నారు. 4 వేలకుపైగా గిరిజన గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో జరిగే కార్యక్రమాలతో ఐసిడిఎస్ కార్యక్రమాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల్లో పిల్లలకు మంచి పోషకారం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని, రెండు వేల అంగన్వాడీ కేంద్రాలు, 1,268 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఇక్కడ ఉన్నాయన్నారు. పూరి గుడిసెల్లో ఉ న్నవారికి పక్కా ఇళ్లు కట్టించనున్నట్లు తెలిపారు. పాడేరు, శ్రీశైలం ప్రాంతాల్లో ఎక్కువగా గిరిజనులు ఉన్నట్లు గుర్తించామని, వీరిలో కొందరికి ఆధార్, రేషన్ కార్డులు లేవని తెలిపారు. వీరికి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కార్డులు మంజూరు



చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో వైద్యులను నియమించినా వారు అక్కడ ఉ ండటం లేదని, అందువల్ల గిరిజనులకు వైద్య సేవలు అందించడం సాధ్యం కావడం లేదన్నారు. పట్టణాల్లో కంటే గిరిజన గ్రామాల్లోనే సాధారణ ప్రసవాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. మెగా డిఎస్సిలో 2 వేల పైచిలుకు ఉద్యోగాలు గిరిజనులకు ఉన్నాయని, దీని వల్ల యువతకు ప్రయోజనం ఉంటుందన్నారు.

# ఐపీఎల్ మ్యాచ్ లు నిరవధిక వాయిదా! ఈ ఏడాది సెప్టెంబర్ అక్టోబర్ లో నిర్వహించే ఛాన్స్!

హైదరాబాద్'నివాస్ న్యూస్ మే 9

భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఐపీఎల్ - 2025ను బి సి సి ఐ నిరవధిక వాయిదా వేసింది. గురువారం ధర్మశాల వేదికగా జరిగిన పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ మ్యాచ్ అర్థాంతరంగా రద్దయిన సంగతి తెలిసిందే. మ్యాచ్ జరుగుతున్న సమయంలో లైన్ ఆఫ్ కంట్రోల్ వెంబడి పాకిస్తాన్ డ్రోన్స్, మిస్సైల్స్ తో దాడులు జరిపిన సంగతి తెలిసిందే. దీంతో భద్రతా కారణాలతో మ్యాచ్‌ను రద్దు చేశారు. కాగా వాయిదా పడిన ఐపీఎల్ లీగ్ మ్యాచ్ లు ఈ ఏడాది సెప్టెంబర్ అక్టోబర్ లో జరగవలసిన ఆసియా కప్ ప్లేస్ లో ఈ ఐపీఎల్ మ్యాచ్ లు నిర్వహిస్తారని క్రికెట్ వర్గాలు తెలిపాయి. ఐపీఎల్ నిరవధిక వాయిదా పడడంతో రాయల్ ఛాలెం జర్స్ ఆఫ్ బెంగళూరు అభిమానులు నిరాశలో మునిగిపోయారు. ఈ ఏడాది ఆరంభం నుంచి అదరగొడుతున్న ఆర్‌సీబీ.. ఈరోజు శుక్రవారంగెలిచి ప్లే ఆఫ్స్‌కు చేరుకోవాలని చూసింది. కానీ,



ఐపీఎల్ వాయిదాతో ఆ జట్టుకు నిరాశ ఎదురైం ది. ఎన్నో ఏళ్ల నుంచి కప్పు కోసం ఎదురుచూస్తున్న బెంగళూరు ఫ్యాన్స్ ఈ సారి కూడా అది కలగానే మిగిలి పోతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 2022లో అగ్నివీర్ లో పోస్టింగ్.. ఆపరేషన్ సింధూర్ లో మరణం..!



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 9**

ఏపీలోని శ్రీసత్యసాయి జిల్లా కు చెందిన జవాను జమ్మూకశ్మీర్‌లో వీరమరణం పొందారు. గోరంట్ల మండలం గడ్డంతండా పంచాయతీ కల్లితండాకు చెందిన మురళీనాయక్ మృతి చెందినట్లు కుటుంబసభ్యులకు ఆర్మీ నుంచి సమాచారం అందింది. సరిహద్దులో చొరబాటు దారుల కాల్పుల్లో ఆయన మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. 2022లో అగ్నివీర్ జవానుగా సైన్యంలో చేరిన మురళీనాయక్.. రెండు రోజుల క్రితం వరకు నాసిక్‌లో విధులు నిర్వర్తించారు. భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఆర్మీ అధికారులు ఆయన్ను నాసిక్ నుంచి జమ్మూకశ్మీర్‌కు పిలిపించారు. ఈ తెల్లవారుజామున చొరబాటు దారుల కాల్పుల్లో మురళీనాయక్ మరణించారు...

# తిరుమలలో హై అలర్ట్ ఆక్టోపస్ ముమ్మర తనిఖీలు



**తిరుమల నివాస్ న్యూస్ మే 9**

భారత్ పాక్ ఉద్రిక్తత ల నడుమ తిరుమలలో టిటిడి శుక్రవారం హై అలర్ట్ ప్రకటించింది తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు వివిధ ప్రాంతాలు వాహనాలు భక్తులు తిరిగి ప్రాంతాలలో ఆక్టోపస్ బలగాలు టిటిడి విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ పోలీసులు డాగ్స్ ఫ్యాట్స్ బాంబ్స్వాట్స్ బృందాలు తనిఖీలు చేపట్టాయి భక్తులు అప్రమత్తంగా ఉండాలని సిబ్బంది సూచించారు

# భారత్‌కు నేపాల్ మద్దతు



Government of Nepal
MINISTRY OF FOREIGN AFFAIRS
Kathmandu, Nepal

Press Release

The Government of Nepal is deeply concerned about the escalating tensions between India and Pakistan, following the terrorist attack on innocent tourists in Pahalgam, India on 22 April 2025 in which a Nepali national also had lost his precious life. During this tragic period, Nepal and India stood in solidarity, united in shared grief and suffering.

It may be recalled that Nepal had immediately and unequivocally condemned the barbaric terrorist attack, consistent with its resolute stance against all forms of terrorism. Nepal stands together with all in the fight against terrorism. In line with its principled position, Nepal shall not allow any inimical forces to use its soil against its neighbouring countries.

Nepal hopes for de-escalation of tension and affirms its commitment to lasting peace and stability in the region.

Ministry of Foreign Affairs
Government of Nepal
8 May 2025

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో తన మద్దతు ప్రకటిస్తూ నోట్ విడుదల చేసిన నేపాల్ విదేశాంగ మంత్రిత్వ

# యుద్ధం జరిగిన ఆహార అవసరాలకు ఇబ్బంది ఉండదు కేంద్రం



**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

పాకిస్తాన్తో ఉద్రిక్తత లనేపథ్యంలో దేశంలోని ఆహార భద్రత పై కేంద్రం కీలక ప్రకటన చేసింది దేశీయ అవసరాలకు తగినంత బియ్యం గోధుమలు ఉన్నాయని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ వెల్లడించారు ఏవైనా ఘర్షణలు సుదీర్ఘకాలం కొనసాగిన ప్రజల ఆహార అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు త భద్రత ఏర్పాట్లు చేసినట్లు చేసినట్టు తెలిపారు యుద్ధ పరిస్థితులలో కూడా దేశానికి ఆహార సరఫరా లో అంతరాయం ఉండ బోధని స్పష్టంగా పేర్కొన్నారు

# జమ్ము కశ్మీర్‌లో కాల్పుల మోత

## చీకటి పడడంతో కాల్పులకు తెగబడుతున్న పాక్



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

జమ్మూ లక్ష్యంగా పాకిస్తాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోంది. భారత వైమానిక రక్షణ దళాలు పాకిస్తానీ డ్రోన్లను నేలకూలుస్తున్నాయి. పేలుళ్ల శబ్దాలు వినిపిస్తున్నాయని, ఆకాశంలో మెరుపులు కనిపిస్తున్నట్లు ప్రజలు చెబుతున్నాయి. భయంతో పరుగులు తీస్తున్నారు. లైవ్ అప్ డేట్స్ తెలుసుకుందాం పదండి భారత్ పాక్ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత భారత్ పాక్ సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత చీకటి పడడంతో కాల్పులకు తెగబడుతున్న పాక్ యూరీ, కుప్వారా, పూంఛ్, నౌగామ్ సెక్టార్లలో కాల్పులకు తెగబడుతున్న పాక్ బలగాలు జైసల్మేర్, యూరీలో మోగిన సైరన్లు, బ్లాక్ అవుట్ పాక్ కాల్పులను తిప్పికొడుతున్న భారత బలగాలు జమ్ముకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్ సరిహద్దులో హై అలర్ట్..

# ఇండో-పాక్ వార్‌పై చైనా షాకింగ్ రియాక్షన్ ఏమందంటే




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

ఢిల్లీభారత్-పాకిస్థాన్ యుద్ధంపై చైనా రియాక్ట్ అయింది. దాయాది దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇండో-పాక్ మధ్య నెలకొన్న పరిణామాలు తమను టెన్షన్ పెడుతున్నాయని తెలిపారు. టెర్రరిజం ఏ రూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని లిన్ జియాన్ స్పష్టం చేశారు. పొరుగు దేశాలైన భారత్-పాకిస్థాన్ అంతర్జాతీయ చట్టాలను పాటించాలని ఆయన రిక్వెస్ట్ చేశారు. శాంతి, స్థిరత్వం కోసం ఇరు దేశాలు కృషి చేయాలని కోరారు. సిచ్యువేషన్‌ను మరింత క్లిష్టతరం కాకుండా చూడాలని, సంయమనం పాటించాలని చైనా ప్రతినిధి సూచించారు. ఇండో-పాక్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించడానికి ప్రపంచ దేశాలతో కలిసి క్రియాశీలక పాత్ర పోషించడానికి తాము రెడీగా ఉన్నామని లిన్ జియాన్ పేర్కొన్నారు.

ఎప్పుడూ రెడీ

భారత్-పాకిస్థాన్ వార్ మీద చైనాతో పాటు ఇతర దేశాలు కూడా స్పందిస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. ఇరు దేశాల మధ్య ఘర్షణలు కంప్లీట్‌గా ఆగాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఇది కుక్కకాటుకు చెప్పుదెబ్బలా ఉందన్నారు. దీంతో తొలుత టెర్రరిస్టులు అటాక్ చేశారు కాబట్టే ఆ తర్వాత ఇండియన్ ఆర్మీ ప్రతిదాడి చేసిందని ట్రంప్ పరోక్షంగా ఒప్పుకున్నట్లయింది. ఘర్షణలకు తెరదించేందుకు తమ వంతుగా సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరు దేశాలతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని.. సాయం చేయాల్సి వస్తే తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని యూఎస్ అధినేత పేర్కొన్నారు.

# మేం సిద్ధం దేనికైనా రెడీ

## రక్షణ మంత్రితో సమావేశంలో త్రివిధ సైన్యాధిపతులు




**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత కొనసాగుతోంది. గురువారం రాత్రి ఎల్‌ఓసీతో సహా భారతదేశంలోని అనేక ప్రాంతాలపై దాడి చేయడానికి పాకిస్తాన్ ప్రయత్నించింది. అయితే, ఆ ప్రయత్నాన్ని భద్రతా దళాలు భగ్నం చేశాయి. ఇదిలా ఉంటే త్రివిధ సైన్యాధిపతులతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమావేశం అయ్యారు. జాతీయ భద్రతా పరిస్థితిని సమగ్రంగా సమీక్షించారు. మారుతున్న భద్రతా పరిస్థితికి సంబంధించిన ప్రతి అంశాన్ని సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ ఆ తరువాత పరిస్థితిపై రక్షణ మంత్రితో ముగ్గురు సైన్యాధిపతులు,సి డి.ఎస్ జనరల్ అనిల్ చౌహాన్ సమావేశం అయ్యారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అత్యున్నత సైనిక నాయకత్వంతో సమావేశం నిర్వహించి, జాతీయ భద్రతా పరిస్థితిని తెలుసుకున్నారు. మారుతున్న భద్రతా పరిస్థితికి సంబంధించిన ప్రతి అంశాన్ని సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ. పి. సింగ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి సమావేవంలో చర్చించినట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ ప్రయత్నాలను భారత సైన్యం తిప్పికొట్టిన తర్వాత, రక్షణ మంత్రిత్వ శాఖ.. భారతదేశం తన సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడానికి, తన ప్రజలను రక్షించుకోవడానికి పూర్తిగా సిద్ధంగా ఉందని పేర్కొంది.

# ఉచిత ఆర్టీసీ రద్దు నిర్ణయం ..!

## ఆత్మనిర్భర తెలంగాణ దిశగా చారిత్రక మార్గం..!

### చుంచు కుమార్ రాష్ట్ర అధ్యక్షులు, అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్

**హైదరాబాద్, మే 9 (నివాస్ న్యూస్)**

గత ప్రభుత్వాలు "ఉచిత పథకాలు" పేరిట ప్రజలను ఆదుకుంటున్నట్లు ప్రచారం చేసుకుంటూ, నిజానికి ప్రభుత్వ ఖజానాపై భారంగా మారిన విధానాలను అమలు చేశాయి. అయితే వాటి వల్ల నిజంగా సామాజిక ప్రయోజనం కలిగిందా? అనేది ఇప్పటికీ వివాదాస్పద అంశం. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఉచిత ఆర్టీసీ ప్రయాణాల రద్దు నిర్ణయం... వివిధ వర్గాల్లో ప్రశంసలు అందుకుంటోంది "ఇది ఉచిత పథకాల ఉరితాడును తొలగిస్తూ, మహిళలను ఆత్మనిర్భరత దిశగా నడిపించే చారిత్రక నిర్ణయం" అని పేర్కొన్నారు.-చుంచు కుమార్

ఉచిత రవాణా కన్నా... ఉచిత అవకాశాలు అవసరం!

చుంచు కుమార్ మాట్లాడుతూ, ఉచిత రవాణా వలన ఉద్యోగాల్లో ఉన్న కొద్ది వర్గాలకే ప్రయోజనం దక్కుతోంది. గ్రామీణ ప్రాంతాల గృహిణులు, నిరుపేద మహిళలు ఈ ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవడం కష్టమే. అందువల్ల ఈ నిధులను వాటి స్థానంలో రుణ ప్రోత్సాహక పథకాలుగా మలిస్తే, మహిళలు స్వయం ఉపాధి మార్గాల్లో ఎదిగి - నిజమైన ఆత్మనిర్భరంగా మారవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

"ఉచితం పేరుతో ఉరితాడు వేయకండి... సమర్థవంతమైన మహిళలను సమర్థంగా చేయండి!" - చుంచు కుమార్

ఉచిత పథకాల వల్ల ఏర్పడిన సమస్యలు - సమీక్ష అవసరం:

1. అర్హతల లెక్కలు గల్లంతయ్యాయి: నియమాలు లేని పంపిణీ వల్ల అసలైన లబ్ధిదారులు పక్కకు వెళ్లిపోయారు.

2. ఆర్థిక భారం పెరిగింది: ఆర్టీసీ వేల కోట్ల బకాయిలు చెల్లించలేని స్థితికి ప్రభుత్వం చేరుకుంది.

3. దుర్వినియోగం - ఉత్పాదకతపై దెబ్బ: చౌకగా జీవితాన్ని చూడటంతో ప్రజల్లో ప్రయత్నం తక్కువైంది.

4. ప్రభుత్వానికి చురుకైన సూచనలు:

చుంచు కుమార్ సూచించిన విధంగా:

ఉచిత ప్రయోజనాల స్థానంలో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు కల్పించే పథకాలు రూపొందించాలి.

విద్యా స్థాయి, నైపుణ్యాల ఆధారంగా నేరుగా కుటుంబాల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సహాయం అందించాలి. విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలపై నిధులను కేంద్రీకరించాలి.నకిలీ లబ్ధిదారులపై చర్యలు తీసుకుని, నిజమైన హక్కుదారులకు మద్దతు ఇవ్వాలి. ప్రజల చేతుల్లో శక్తి - ఆర్థికంగా ఎదిగేలా భద్రంగా చేయాలి ఈ విధంగా ప్రజల చేతుల్లో నైపుణ్యాన్ని పెంచేలా, ప్రభుత్వ నిధులను నిర్మాణాత్మకంగా వినియోగించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్ట యూనియన్ అభినందిస్తోంది.



"ఉచిత ప్రయాణాలు కాదు... ఉచిత అవకాశాలు ఇవ్వండి.

మహిళలు తమ ప్రతిభతో దేశాన్ని మార్చగలరు!" - చుంచు కుమార్

ప్రజల శ్రమను గౌరవించే పాలనకు - ఈ నిర్ణయం మార్గదర్శి కావాలని ఆశిద్దాం.

# "ఆపరేషన్ సింధూర్ విజయం..!

## S-400 సుదర్శన చక్రం దెబ్బకు పాక్ బంకర్లకు పరిమితం!"

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

దేశ భద్రతను సవాలు చేసిన పాకిస్తాన్ కు భారత్ చుక్కలు చూపించింది. భారతదేశానికి చెందిన సరిహద్దు ప్రాంతాలలోని 25 నగరాలపై పాకిస్తాన్ ప్రయోగించిన మిస్సైల్స్, డ్రోన్లు ం అత్యాధునిక రక్షణ వ్యవస్థ S-400 సుదర్శన చక్రం చాప కింద నీరులా తునాతునకలయ్యాయి. గగనతలంలోనే అడ్డగించి నాశనం చేసిన భారత సైన్యం పాకిస్తాన్ కు ఘాటైన బుద్ధి చెప్పింది. ఈ విజయవంతమైన యుద్ధ వ్యూహాన్ని ఆపరేషన్ సింధూర్గా గుర్తిస్తున్నారు. ఈ విజయానికి గర్వంతో స్పందించిన భారత ప్రజలు, ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్ నాథ్ సింగ్లకూ కృతజ్ఞతలు తెలియజేశారు. దేశం గర్వించదగిన రీతిలో స్పందించిన వారు, వీర సైనికులకు సిందూరం దిద్ది, వీరతిలకంతో జై జై కారాలు పలికారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, "పాకిస్తాన్ యొక్క రాడార్, సమాచార వ్యవస్థలను ధ్వంసం చేసిన భారత సైనికుల పోరాటం ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసింది. ఈ దెబ్బతో పాక్ నాయకులు భయపడి బంకర్లలో తల దాచుకున్నారు. భారత్ విజయ గాత్రాన్ని అంతర్జాతీయ సమాజం ప్రశంసిస్తోంది," అన్నారు. భారత్ ప్రయోగించిన మిస్సైల్, డ్రోన్ దాడుల్లో పాక్‌కు చెందిన 26 మంది ఉగ్రవాదులు మరణించారని, ఇది పాక్ రాక్షసత్వానికి తగిన దెబ్బగా మారిందని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా దేశాలు భారత్‌కు మద్దతు తెలపడం, సహకారాన్ని అందించడం శుభ సంకేతమని ఆయన తెలిపారు.

భారత్ విజయ గాథ:

సరిహద్దుల్లో 25 నగరాలపై మిస్సైల్, డ్రోన్ దాడులకు ఘాటైన ప్రతీకారం

S-400 వ్యవస్థ ద్వారా వాయు దాడులను గగనతలంలోనే



అడ్డుకోవడం

ఆపరేషన్ సింధూర్ విజయవంతం

పాక్ నేతలు బంకర్లలోకి పారిపోవడం

26 ఉగ్రవాదుల నిర్మూలన

అంతర్జాతీయ మద్దతు, దేశవ్యాప్తంగా ప్రజల హర్షధ్వానాలు

దేశ భద్రతకు వ్యతిరేకంగా ఆలోచించే ప్రతి శక్తికి ఇది గుణపాఠంగా నిలుస్తుంది. ఈ విజయంతో భారత్ తన రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ తిరుగులేని శక్తిగా ఎదుగుతోంది.

# రెండవ రోజు భారత్ పాక్ సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత పాకిస్తాన్ దాడులను సమర్థవంతంగా ఎదుర్కొంటున్న భారత్

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 9**

పహాల్గం ఉగ్రదాడికి ప్రతి కారంగా భారత్ పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ మెరు పు దాడులతో ధ్వంసం చేసింది. దీంతో ప్రతీకారంతో రగిలిపోతోన్న పాకిస్థాన్.. దేశంలోని 15 నగరాలను టార్గెట్ చేస్తూ క్షిపణులను మోహరించగా..

భారత్ గగనతల రక్షణ వ్యవస్థతో వాటిని తిప్పికొట్టింది. దీంతో గురువారం రాత్రి పాక్ సైన్యం భారత్‌పై డ్రోన్లు, యుద్ధ విమానాలను ప్రయోగించడంతో భారత్ సైన్యం 8 డ్రోన్లను, 3 ఫైటర్ జెట్లను కూల్చేసింది. దీనికి బదులుగా పాక్ పోర్టులపై దాడిచేసింది.

చీకటి పడగానే పాక్, భారత్ పైకి డ్రోన్లతో దాడి

జమ్మూ సహా పలు ప్రాంతాల్లో బ్లాక్‌అవుట్

చీకటి పడగానే మరోసారి పాకిస్తాన్ రెచ్చిపోయింది. సరిహద్దుల్లో మళ్లీ డ్రోన్ దాడులతో ఈరోజు రాత్రి విరుచుకుపడుతోంది. మరోవైపు.. పాక్ డ్రోన్లను భారత్ సైన్యం కూల్చివే స్తోంది. జమ్మూ, అక్నూర్, సాంబ, ఫోక్రాం, యూరి, క్యూపార ఉదంపూర్, పఠాన్‌కోట్ సెక్టార్లలో పూర్తిస్థాయిలో బ్లాక్ అవుట్ విధించారు. ఇక సాంబ సెక్టార్‌లో పేలు డు శబ్దాలు వినిపించినట్లు చెబుతున్నారు. ఇక జమ్మూ కాశ్మీర్‌లోని ప్రజలు వీధుల్లోకి రావద్దని.. ఇళ్లకే పరిమితం కావాలని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సూచించారు.

28 ఎయిర్‌పోర్టుల మూసివేత పొడిగింపు

ఇప్పటికే దేశంలో 28 ఎయిర్‌పోర్టులను తాత్కాలికంగా



మూసివేసినట్లు కేంద్ర పౌరవిమానయాన శాఖ ప్రకటించింది. అయితే తాజాగా వాటి మూసివే తను మరింత పొడిగిం చింది. మే 10వ తేదీ నుంచి మే 15వ తేదీ ఉదయం 5.29 గంటల వరకు ఈ 28 ఎయిర్‌పోర్టులు మూసివేసి ఉంటాయని తేల్చి చెప్పింది.

# వందేమాతరం అని నినదించండి -బిసి విభాగం, తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి. నివాస్ న్యూస్ ప్రతినిధి భారతదేశ సమగ్రతను దెబ్బతీయాలని చూస్తున్న పొరుగు దేశమైన పాకిస్తాన్ కుట్రలను అడ్డుకోవడానికి మనందరం కలిసికట్టుగా భారత ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రతీ ఒక్క భారతీయుడు వందేమాతరమంటూ నినదించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు వెళుతున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేని పాకిస్తాన్ తన కుట్రపూరితమైన వైఖరితో తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, ముష్కర మూకలను మన దేశంలోకి జొప్పించి అస్థిర పరచాలన్న కుట్రను భగ్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతీ చర్యకు యావత్ భారతదేశం అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రోద్బలంతో దేశంలోకి జొరబడాలని చూస్తున్న తీవ్రవాదులను, వారికి మద్దతుగా నిలుస్తున్న పాకిస్థాన్ సేనలను అడ్డుకోవడానికి తనవంతుగా సేవలందించడానికి ముందుకు వచ్చిన శ్రీ సత్యసాయి జిల్లా, పెనుకొండ శాసనసభ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళి నాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరం అని, దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ కు స్థానిక పూసల వీధి కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి.దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, రావిళ్ళ మునిరాజా నాయుడు, డా.నివేదిత



మోరె, నాగమల్లి దుర్గాప్రసాద్, డా.యం.ఉమేష్ రావు, పేట బాలాజీ రెడ్డి, కాసరం రమేష్, వజ్రం కిషోర్, దొరైరాజ్ రెడ్డి, మునిరాజా యాదవ్, డి.వి.నారాయణ, కోట చంద్రశేఖర్, కె.వి.ప్రతాప్, మురళి, షేక్ మహబూబ్ బాషా, చాంద్ బాషా, యం.యస్.రెడ్డి, నాగరాజు, భాస్కర్, మణికంఠ, ఆనంద్ గౌడ్, రమేష్, సతీష్, కిరణ్, వినోద్, వెంకటస్వామి, సురేష్, లోకేష్, నూర్ మొహమ్మద్, చాంద్ బాషా, ముజీబ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు

పామూరు. నివాస్ న్యూస్ ప్రతినిధి పామూరు మండల బిజెపి అధ్యక్షులు ఉమ్మడిశెట్టి శ్రీను అధ్యక్షతన బిజెపి కనిగిరి అసెంబ్లీ కన్వీనర్ కొండిశెట్టి వెంకటరమణయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని పామూరులోని రుక్మిణి సత్యభామ సమేత శ్రీ శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవస్థానం నందు పూజా కార్యక్రమం పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వాలని, పాక్ ముష్కరులను మట్టుపెట్టే శక్తి, మనోధైర్యం భారత సైనికులకు ప్రసాదించాలని గత నెల 22వ తేదీ జమ్మూ కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గాం లో హిందువులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు కాల్పులలో మరణించిన మన భరతమాత ముద్దుబిడ్డలు పై జరిగిన ఉగ్రదాడి ప్రతీకారంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, రాజ్ నాథ్ సింగ్, అమీషా, అజిత్ దోవెల్, జయశంకర్,మరియు మన దేశ ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ సారధ్యంలో



పాకిస్తాన్లోని ఉగ్రవాద స్థావరాలపై విరోచిత దాడులు చేసి వందమంది ఉగ్రవాదులు మట్టు పెట్టడం జరిగింది. ఇందుకుగాను మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ తీవిధ దళాల అధిపతులు, పోరాట ఫలితం ముమ్ముందు కూడా దేశం విజయపథంలో నడిపించాలని స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించబడింది మరియు దేశ సరిహద్దులలో మన దేశ రక్షణ వ్యవస్థకు మద్దతుగా, నిలిచి శక్తి వంచన లేకుండా పోరాడి వీర మరణం పొంది,చనిపోయిన, వీర జవాన్లు, భారత పౌరులు అందరికీ ఆత్మ శాంతి చేకూరాలని, భగవంతుని ప్రార్థిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో సింగరాజు శివ కృష్ణ, కొప్పరపు సుబ్బారావు, ద్రోణాదుల చరణ్, పెరమణ విజయ్ కుమారచారి, వాయినేని రాఘవ, బత్తుల సత్యం, నొస్సమ్ నాగేంద్రచారి, శేషం మోషే, మీనిగ శ్రీనివాసులు, షైక్ ఖాజా రహ్మతుల్ల, షైక్ చంద్ భాష,యాదల రమణయ్య, సరాబు చంద్ర, కొల్లూరి మహేష్,నర్సింగు సాంబయ్య,జనసేన మండలం అధ్యక్షులు దర్శి ఏడుకొండలు బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావసరాలు తీర్చడమే మా కర్తవ్యం - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

## - దానవాయిపేట గాంధీ పార్కులో ఆర్వో ప్లాంట్ ప్రారంభం





రాజమహేంద్రవరం, నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రజావసరాలు తీర్చడమే తమ కర్తవ్యమని, దానిలో భాగంగానే ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. స్థానిక దానవాయిపేటలోని గాంధీ పార్కులో రూ. 4 లక్షలతో భవానీ ఛారిటబుల్ ట్రస్టు పరమేసు బయోటెక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవికాలం నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరగుతోందన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి పుట్టిన రోజు సందర్భంగా ఆర్టీసీ కాంప్లెక్స్, ప్రభుత్వాసుపత్రిలో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం దానవాయిపేట గాంధీ పార్కులో ఆర్వో ప్లాంటు ప్రారంభించుకోవడం జరిగిందని, త్వరలోనే మరో రెండు ముఖ్య ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఒక్కో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేసేందుకు రూ. 4 లక్షలు ఖర్చవుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు వివరించారు. అనంతరం గాంధీ పార్కునకు వచ్చిన ప్రజలు, పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. పార్కులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్కులో పురుషులు, మహిళలకు వేరు వేరుగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, వాకింగ్ ట్రాక్ సరి చేయాలని ఇంకా అవసరమైన చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ప్రజా సంక్షేమం కోసం తమ కూటమి ప్రభుత్వం తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపడుతోందన్నారు. అనంతరం అందరితో కలిసి పార్కులో పర్యటించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, నగర పాలక సంస్థ అధికారులు ఆయన వెంట ఉన్నారు.

# పసలపూడిలో కిశోరి వికాసం (2) శిక్షణ కార్యక్రమం

రాయవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి రాయవరం మండలం పసలపూడి గ్రామంలో కిశోరి వికాసం వేసవి శిక్షణ కార్యక్రమం శుక్రవారం జరిగింది. బాల్య వివాహాలు , ఆరోగ్య ప్రభావాలకు సంబంధించి కిశోరి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కార్యకర్త డి.ఆదిలక్ష్మి బాల్య వివాహాలు వల్ల వచ్చే నష్టాలు వివరించారు. గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శి సౌజన్య ప్రియాంక మాట్లాడుతూ బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆడపిల్లలు అక్రమ రవాణా, అత్యవసర సమయాల్లో ఉపయోగిం



చాల్సిన టోల్ ఫ్రీ నెంబర్స్ చెప్పారు. అనంతరం గ్రామంలో ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ లో అపరిష్కృత సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రతీ శుక్రవారం ఓపెన్ ఫోరం ... అధికారులతో సమీక్షలో కమిషనర్ కేతన్ గార్గ్






రాజమహేంద్రవరం,నివాస్ న్యూస్ ప్రతినిధి టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి ప్రతి శుక్రవారం ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. LRS (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) మరియు / (బిల్డింగ్ పెనలైజేషన్ స్కీం)లతో పాటు టౌన్ ప్లానింగ్ విభాగంలో అపరిష్కృత సమస్యలకు సంబంధించి అభ్యంతరాలుఉన్నట్లయితేఆరోజున ప్రజలనుంచి అర్జీలుస్వీకరించడం జరుగుతుందన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహించారు. అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలు ప్రతిరోజు టెలికాన్ఫరెన్స్ తప్పనిసరిగా ఫాలో అవ్వాలని.. అప్పుడే చేసే పనిలో మంచి ఫలితాలు ఉంటాయని కమిషనర్ తెలిపారు. ఆన్ లైన్ అప్లికేషన్లు ఎక్కడా పెండింగ్ ఉండకూడదని సూచించారు. భాస్కర్ నగర్లో జరుగుతున్న సర్వేపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్లానింగ్ సెక్రటరీలకు ప్రతిరోజు క్షేత్రస్థాయి పరిశీలన తప్పనిసరి అని తెలిపారు. నగరంలో ఆక్రమణలు తొలగించే కార్యక్రమం నిత్యం జరగాలని.. లేకపోతే నగరంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందన్నారు. అలాగే ఏదైనా ప్రాంతంలో అనధికార ఫ్లెక్సీలు, బోర్డులు గుర్తించినట్లయితే తక్షణమే తొలగించాలన్నారు. ప్లానింగ్ సెక్రటరీలు విధులలో ఏమాత్రంఅలసత్వంవహించినా.ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీ కోటయ్య, ఏసీపీలు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు, ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

# గౌతమీ సూపర్ బజార్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం

-నాడు అవినీతి ఆరోపణలు చేసి, నేడు ఎందుకు నిర్మాణం ఆపడం లేదు

-51ఎంక్వైరీలో ఉన్నపుడు హైకోర్టులో కౌంటర్ ఎందుకు ఫైల్ చేయించడం లేదు

-ఇదే నీ సొంత స్థలం అయితే ఇలాగే వదిలేస్తావా

-ఎమ్మెల్యేని కూడా పార్టీ చేస్తూ హైకోర్టులో ఇంప్లిడ్ అవుతాం

-యథేచ్ఛగా ఇసుక డ్రెడ్జింగ్ వలన మత్స్య సంపదకు, బ్రిడ్జికి ప్రమాదం

-దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ కింద కేసు వేస్తా

-ఆవ భూములు, దేవీచౌక్, పుష్కర్ ఘాట్ లపై, 25శాతం కమిషన్ లపై ఎలాంటి విచారణకైనా రెడీ

-ఎమ్మెల్యే దురాగతాలను మాత్రం వదిలిపెట్టేది లేదు : మాజీ ఎంపీ భరత్



రాజమహేంద్రవరం, నివాస్ న్యూస్ ప్రతినిధి గౌతమీ సూపర్ బజార్ స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న మూడు ఫ్లోర్ ల నిర్మాణం, ఆపకుండా ప్రస్తుత ఎమ్మెల్యే అనుసరిస్తున్న తీరుని వదిలే ప్రసక్తే లేదని మాజీ ఎంపీ, వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ స్పష్టం చేసారు. ఎమ్మెల్యేను పార్టీగా చేసి హైకోర్టులో ఇంప్లిడ్ అవుతామని ఆయన ప్రకటించారు. ఈమేరకు అయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, వైసిపి అధికారంలో ఉండగా అభివృద్ధి , సంక్షేమం రెండుకళ్లుగా భావించి పనిచేస్తే, ఎంపీగా ఉన్న నాపై ఇష్టం వచ్చినట్లు అవినీతి ఆరోపణలు గుప్పించారని, అందులో సూపర్ బజార్ స్థలం లీజు విషయంలో ఐదు కోట్ల రూపాయలు ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణ చేసారని ఆయన గుర్తుచేసారు. అప్పుడు అవినీతి ఆరోపణలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఇప్పుడు నిర్మాణం ఎందుకు ఆపడం లేదని భరత్ నిలదీసారు. వాటిని నిరూపించి వాస్తవాలు ఏమిటో తేల్చాలని సవాల్ చేసినా స్పందించకుండా ఏదేదో మాట్లాడ్డం సరికాదని ఆయన పేర్కొన్నారు. ఐదు కోట్ల రూపాయలు నాకు ముడుపులు ఇచ్చినట్లు అప్పట్లో ఆరోపించి, కరపత్రాలు వేసి, నానా అల్లరి చేసి, ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉండి కూడా నిర్మాణం ఆపడం లేదంటే, మరి ఆ ముడుపులు ఎవరికి దక్కినట్లని భరత్ ప్రశ్నించారు. అసలు అక్కడ నిర్మాణమే పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా ఉందని భరత్ ప్రస్తావించారు. గౌతమీ సూపర్ బజార్ స్థలంలో శ్వాశత ప్రాతిపదికన నిర్మాణం చేయకూడదన్న నిబంధనను ఉల్లఘించారని, ప్లాన్ అప్రూవల్ కోసం సూపర్ బజార్ పక్షాన మున్సిపాల్టీకి దరఖాస్తు చేయాల్సి ఉండగా, కాంట్రాక్టర్ నేరుగా దరఖాస్తు చేసారని, నాలుగు పక్కల కలిపి పది అడుగులు స్థలం వదిలి నిర్మాణం చేయాల్సి ఉండగా,అది జరగడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇన్ని రకాలుగా నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణం సాగిస్తుంటే, ఎమ్మెల్యే ఏం చేస్తున్నట్టు అని ఆయన నిలదీశారు. నగర నడిబొడ్డులో విలువైన స్థలం అన్యాక్రాంతం అయిందని ఇదే ఎమ్మెల్యే గతంలో గగ్గోలుపెట్టి, ఇప్పుడు నిలుపుదల చేయకుండా కాంట్రాక్టర్ హైకోర్టుకి వెళ్ళారని చెప్పి తప్పించుకుంటే ఎలాగని ఆయన ప్రశ్నించారు. 51ఎంక్వైరీలో ఉన్నపుడు గవర్నమెంట్ ప్లీడర్ ద్వారా హైకోర్టులో కౌంటర్ ఫైల్ చేసి, నిర్మాణం ఆపించే చర్యలు ఎందుకు చేపట్టడం లేదో చెప్పాలని భరత్ డిమాండ్ చేసారు. ప్రభుత్వంలో ఉండికూడా ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఇదే నీ సొంత స్థలం అయితే ఇలాగే వదిలేస్తావా అని పేర్కొన్నారు. ఈ విషయంలో తామే ఇంప్లిడ్ అవుతామని, ఎమ్మెల్యేని పార్టీ చేస్తామని ఆయన ప్రకటించారు. అలాగే ఆవ భూములపై సి ఐ డి ఎంక్వైరీ కాదు, సిబిఐ ఎంక్వైరీ వేయించుకో, అంతేకాదు, దేవీచౌక్, పుష్కర్ ఘాట్ లో టైల్స్ విషయంలో కూడా విజిలెన్స్ ఎంక్వైరీ యే కాదు, సిబిఐ, ఈడీ ఎలాంటి ఎంక్వైరీ అయినా వేయించుకో, 25శాతం కమిషన్ తీసుకున్నట్టు చేసిన ఆరోపణపై కూడా ఎదుర్కోడానికి ఎలాంటి విచారణకైనా రెడీయే అని భరత్ ఆ ప్రకటనలో సవాల్ చేసారు. ఆరోపించడం కాదు నిరూపించే దమ్ము కూడా ఉండాలి అని ఆయన పేర్కొన్నారు. నువ్వే దగ్గరుండి ఇసుక యథేచ్ఛగా డ్రెడ్జింగ్ చేస్తున్నావ్, దీని వలన మత్స్య సంపద అంతరించి పోయే ప్రమాదం పొంచివుందని భరత్ పేర్కొన్నారు. దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కి వెళ్తానని, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ కింద కేసు వేస్తానని ఆయన ప్రకటించారు. ఇలా డ్రెడ్జింగ్ చేయడం వలన బ్రిడ్జికి కూడా ప్రమాదం పొంచి ఉందని అందరూ చెబుతున్నా ఆపకపోవడం శోచనీయమని తెలిపారు. ఇక గోదావరి నీరు కలుషితమవుతోందని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే, నాపై సెక్షన్ బి ఎన్ ఎస్ 299కింద నాపై కేసు పెట్టించావు కదా .. మరి చర్యలు ఎక్కడ , అందుకే ఈ అన్ని విషయాలపై నీ సంగతి కూడా తేలుస్తా ‘ అని ఎమ్మెల్యే వాసును ఉద్దేశించి భరత్ ఆ ప్రకటనలో వ్యాఖ్యానించారు. నీ దురాగతాలను ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టబోమని ఆయన స్పష్టంచేసారు.

# దేశంలోకి చొరబాటుకు యత్నం ఏడుగురు టెర్రరిస్టులు హతం

హైదరాబాద్, నివాస్ న్యూస్ మే 9

భారత సైన్యం చేస్తున్న దాడులకు పాకిస్తాన్ వణికిపోతుంది. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా, ఇండియాలోకి చొరబడ్డానికి ప్రయత్నించిన ఏడుగురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది. శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో ఏడుగురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అలర్టైన బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా టెర్రరిస్టులు బలయ్యారు. దీంతో పాకిస్తాన్ తట్టుకోలేకపోయింది. భారత్‌ను దెబ్బ తీయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది. నిన్న 15 చోట్ల సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేసింది. చైనా మిస్సైల్స్, డ్రోన్లతో రెచ్చిపోయింది. భారత సైన్యం వాటిని ధ్వంసం చేసి పడేసింది. ఈ నేపథ్యంలోనే మరోసారి లైన్ ఆఫ్ కంట్రోల్ పొడువునా పాకిస్తాన్ రేంజర్లు దాడులకు పాల్పడ్డారు. మిలటరీ స్టేషన్లను ఇతర నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్లను ప్రయోగించారు. భారత సైన్యం వారి ప్రయత్నాలను సమర్ధవంతంగా తిప్పికొట్టింది.

చేతులెత్తేసిన అమెరికా..

భారత్, పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. యుద్ధం మధ్యలో మేము కలుగజేసుకోము. ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పరిస్థితులు చక్కబడాలని ఆశిస్తున్నాము. రెండు దేశాలను యుద్ధం ఆపమనే స్థితిలో అమెరికా లేదు. యుద్ధం ఆపేలా ప్రోత్సహించే




ప్రయత్నం మాత్రమే చేయగలము. మధ్యలో కలుగజేసుకుని యుద్ధం ఆపమనడం మా పని కాదు'అని అన్నారు.

# కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్ సీపీ లో అసలు ఏమి జరుగుతుంది ?

## పార్టీ కి కంచుకోటలా ఉన్న సింగరాయకొండ మండలం లో నేడు పార్టీ మరింత దిగజారడానికి కారకులు ఎవరు. ?

## మండలం లో అన్నీ తామే అన్నట్లు గా వ్యవహరిస్తున్న ఆ నలుగురే కారణమా ?



సింగరాయకొండ.నివాస్ న్యూస్ ప్రతినిధి మే 9. ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ స్థాపించిన నాటి నుండి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఎదురొడ్డి నిలబడి పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఎందుకు దూరమైనట్లు అని రాజకీయ విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, అయితే ఈ నేపథ్యంలో భాగంగా ఇదే నియోజకవర్గం పరిధిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న విభేదాల విషయంపై పూర్తిస్థాయిలో ఆరు మండలాల పరిధిలో జరుగుతున్న విషయాలపై పార్టీ , క్యాడర్ పై, పార్టీకి ఆది నుంచి ఈరోజు వరకు కష్టపడుతున్న కార్యకర్తలు ప్రథమ ద్వితీయ స్థాయి నేతల విషయాలపై వారు పార్టీ కోసం పార్టీ విజయం కోసం పగలు రాత్రి తేడా లేకుండా కష్టపడి పనిచేస్తున్న తరుణంలో అలాంటి వారిని ఇక్కడ నాయకత్వం వారిని గుర్తించకపోవడం పూర్తిస్థాయిలో విస్మరించడం నాయకత్వం ఇక్కడ పూర్తిగా విఫలం అయింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసలు సిసలైన కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఆకులు కాలిన తర్వాత, చేతులు పట్టుకుంటే ఏమి ప్రయోజనం, అన్నట్లుగా ఉంది కొండపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహార శైలి, ఇందులో భాగముగా పార్టీలో కష్టపడి పనిచేసే వారిని మాత్రం పక్కనపెట్టి, సీనియర్లు అనగా ప్రథమ ద్వితీయ స్థాయి నేతలు మీద లేనిపోని అబద్ధాలు చెప్పి వారి స్వప్రయోజనం కోసం రాజకీయ ఎదుగుదల కోసం చేస్తున్న తొందరపాటు నిర్ణయాల వల్ల ఇక్కడ పార్టీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది, కానీ వీలైనంత త్వరలో అధిష్టానం అనగా తాడేపల్లి పెద్దలు అసలు వాస్తవాన్ని ఇక్కడ జరుగుతున్న ఒంటెద్దు పోకడి రాజకీయం చేస్తున్న ఆ నలుగురు వ్యక్తులు పార్టీకి పూర్తిస్థాయిలో చెడ్డ పేరు తెస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రథమ ద్వితీయ స్థాయి నేతలు వీరి పోకడి చూడలేక. , పార్టీకి అంటి అంటున్నట్లుగా దూరంగా ఉండటం నియోజకవర్గం క్యాడర్లో నిరుత్సాహం పూర్తిస్థాయిలో ఏర్పడింది అని చెప్పడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు, పై విషయాలపై తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా కొండపి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆరు మండలాల్లో ప్రజా అభిప్రాయ సేకరణ స్వీకరించి వాస్తవ విషయాలు కాస్త లోతుగా తెలుసుకున్నట్లయితే ఆసక్తికరమైన విషయాలు తెలుగులోకి వస్తాయని సాక్షాత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామ పరిధిలో ఉండే కార్యకర్తలు విన్నపించుకుంటున్నారు

ప్రజాభిప్రాయ సేకరణలో కొండపి నియోజకవర్గం లో వెలుగు చూసిన పచ్చి నిజాల పై ప్రత్యేక కథనం

కొండపి నియోజకవర్గం పుట్టినప్పటి నుండి ఇక్కడ ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, కమ్యూనిస్టులు, తెలుగుదేశం పార్టీ ల మధ్యే పోటీ ఉంటూ వచ్చేది కాలక్రమేణా అది టీడీపీ,కాంగ్రెస్ పార్టీ ల మధ్యే ప్రధాన పోటీగా మారిపోయి నియోజకవర్గం లో ఇరు పార్టీ లు బలమైన పార్టీ కేడర్ కలిగియుండి తమ బలాబలాను నిరూపించుకుంటూ వచ్చాయి అయితే వైఎస్ఆర్ మరణం మరియు రాష్ట్ర విభజన తదనంతరం జరిగిన పరిణామాల్లో భాగం గా కాంగ్రెస్ పార్టీ పూర్తి గా కనుమరుగు కాగా 2011 లో వైఎస్ఆర్ తనయుడు జగన్ మోహన్ రెడ్డి గారు స్థాపించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం లో బలమైన కేడర్ తో బలమైన పార్టీ గా అవతరించింది.కానీ తరువాత జరిగిన 2014,2019 సార్వత్రిక ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీ అయినా టీడీపీ చేతిలో స్వల్ప మెజారిటీ తో ఓటమి పాలయ్యింది.ఈ ఓటమి కి కారణం కూడా పార్టీ అధిష్టానం అప్పటిదాకా పార్టీ కోసం పని చేసిన నియోజకవర్గ ఇంఛార్జి నీ కాదని కొత్త అభ్యర్థిని బరిలో దించాలని తీసుకున్న అనాలోచిత,తొందరపాటు నిర్ణయమే ఓడి పోవడానికి ప్రధాన కారణం గా ఇక్కడి వైఎస్ఆర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు చెప్తున్న నిజం ఇదిలా ఉండగా తరువాత జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎలాగైనా సరే ఈ నియోజకవర్గం లో వైఎస్ఆర్ పార్టీ జెండా ఎగర వెయ్యాలనే కృతనిశ్చయంతో మరలా అప్పటిదాకా పార్టీ నియోజకవర్గ బాధ్యుడు గా పని చేసిన వ్యక్తిని కాదని కొత్త ప్రయోగం గా ఆర్థికం గా బలవంతుడు అనే కోణం లో ఆలోచించి,ఇక్కడ పార్టీకి బలమైన కేడర్ గా ఉన్న హరిజన సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అత్యధికం గా ఉన్నప్పటికి,గతం లో ఇరు పార్టీ ల నుండి కూడా పోటీ చేస్తున్న హరిజన సామాజిక వర్గాన్ని కాదని ఆది ఆంధ్ర సామాజిక వర్గానికి చెందిన అప్పటి యర్రగొండ పాలెం శాసన సభ్యులు మరియు మున్సిపల్ శాఖ మాజీమంత్రి అయిన ఆదిమూలపు సురేష్ ని కొండపి నియోజకవర్గ ఇన్చార్జి గా నియమించి ఆయన్నే అభ్యర్థిగా బరిలోకి దించింది.కానీ ఆయన మాత్రం ఎక్కడ కూడా పార్టీ అధినేత అంచనాలను అందుకోలేకపోయాడు. ఎన్నికల్లో అందరినీ కలుపుకోలేక పోయాడు పలువురుపార్టీ ద్రోహులకు,స్వర్ధపరులకే ప్రాధాన్యతను ఇస్తూ,వాళ్ళనే తనవెంట బెట్టుకొని తిరిగాడు పెద్ద మొత్తంలో డబ్బు ఖర్చుపెట్టినప్పటికి అది ఓటర్ లకి చేరవేయడం లో బాగా విఫలమయ్యాడనే విమర్శలు పార్టీ కేడర్ నుండి పలువురు కార్యకర్తలు నాయకులు ఆరోపించారు ,అసలు తాము మొత్తుకొని చెప్తున్నా ఎక్కడ కూడా ఎవ్వరి మాటలు లెక్కపెట్టకుండా ఒంటేద్దు పోకడలతో పార్టీ లో క్రింది స్థాయిలో ఏమి జరుగుతుందో తెలుసుకోలేకపోయాడనీ,ఫలితం గా నియోజకవర్గ చరిత్ర లో ఎన్నడూ చూడని విధంగా కనీ వినీ ఎరుగని రీతిలో లో అత్యంత భారీ ఓటమి తో పార్టీ ఘోర ఓటమిని చవిచూడాల్సి వచ్చిందనీ,ఇది తమకు పార్టీ కి కూడా చాల బాధాకరమైన,అవమానకరమైన ఓటమి అని ఇక్కడ వైఎస్ఆర్ పార్టీ కి చెందిన నాయకులు,కార్య కర్తలు చెప్తున్న మాట.ఏది ఏమైనప్పటికీ నియోజకవర్గం లో పార్టీ కి ఎంతో బలమైన కేడర్ ఉన్నప్పటికి సమర్థవంతంగా నడిపించే నాయకుడు లేడనీ ఇప్పటికైనా పార్టీ అధిష్టానం ఈ కొండపి నియోజకవర్గం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్టీ లో ఉన్న చెత్తను ఏరిపారేసి పార్టీ లో అందరినీ కలుపుకొని పోయే సమర్థవంతమైన నాయకుడిని ఇంఛార్జి గా నియమించినట్లైతే రాబోవు 2027 గానీ 2029 గానీ ఎప్పుడైనా సరే జరగబోయే ఎన్నికల్లో ఈ కొండపి గడ్డ మీద వైఎస్ఆర్ సీపీ జెండాను ఎగుర వేసి ఈ సీటుని జగన్ మోహన్ రెడ్డి గారికి కానుకగా ఇచ్చి మా సత్తా ఏంటో నిరూపించుకుంటామని ఇక్కడి వైఎస్ఆర్ సీపీ నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు ముక్త కంఠం తో చెప్తున్నారు

# చిన్నారిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి:-ఐద్వా

ప్యాపిలి : నివాస్ న్యూస్ ప్రతినిధి చిన్నారిని హత్య చేసిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకురాలు షమీం బేగం డిమాండ్ చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, మహిళలకు భద్రత కల్పించాలని ఆస్పత్రి ఎదుట ఎదుట శుక్రవారం ఐద్వా నాయకులు ధర్నా చేపట్టారు. అనంతరం చిన్నారి మఅత దేహానికి ఐద్వా నాయకురాలు షమీం బేగం, మాధవి, షబానా, లక్ష్మీదేవి బఅందం నివాళి అర్పించారు. ఐద్వా నాయకురాలు షమీం బేగం మాట్లాడుతూ గోరంట్ల గ్రామానికి చెందిన చిన్నారిని ఎరుకలచెరువు గ్రామానికి చెందిన ఎల్లప్పకు గత ఐదు నెలల క్రితం వారు అడిగినంత కట్నం కానుకలు ఇచ్చి పెద్దలు పెళ్లి చేశారని అన్నారు.

# నీళ్లు లేక ఇబ్బందులు పడుతున్నాం



మద్దిపాడు : నివాస్ న్యూస్ ప్రతినిధి గత నెల రోజుల నుంచి గ్రామంలో నీళ్ళు లేక ఇబ్బందులు పడుతున్నామని ఇనమనమేల్లూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలులోని మంగమూరు రోడ్డులో గల ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నెలరోజుల నుంచి గ్రామంలో నీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. గుండ్లకమ్మ నదిలో నీరు లేకపోవడం వల్ల జామ తోటలు కూడా ఎండిపోతున్నాయన్నారు. గుండ్లకమ్మ డ్యామ్ నుంచి రెండు గేట్లు ద్వారా నీటిని విడుదల చేస్తే తమకు నీటి కష్టాలు తప్పుతాయని చెప్పారు. అదేవిధంగా జామ తోట రైతులు కూడా నష్టపోకుండా ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం పొలాల్లో ఉన్న బోరు మోటర్ల ద్వారా గ్రామానికి రెండు రోజులకు ఒకసారి నీళ్లు ఇస్తున్నారని చెప్పారు. అధికారులు వెంటనే స్పందించకుంటే మరిన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ నీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కూడా చొరవ చూపాలని నాయకులు కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నైనాల భావనారాయణ, ఊదరగుడి ఆదినారాయణ, దొప్ప సుబ్బారావు, దొప్ప శేషయ్య, బజ్జ మంగమ్మ, భీమవరపు శ్రీనివాసరావు, ఆరుద్ర అనిల్, ఎంపీసీ నగర వాసులు ఉన్నారు.

# గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

కపిలేశ్వరపురం : నివాస్ న్యూస్ ప్రతినిధి గర్భిణులు ప్రతినిత్యం పౌష్టికాహారం తీసుకుని వైద్య సలహాలు పాటించడం ద్వారా పుట్టబోయే బిడ్డ తల్లి ఆరోగ్యవంతంగా ఉంటారని అంగర పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ పి.రత్నకుమారి అన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కపిలేశ్వరపురం మండలంలోని అంగర, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు నిర్వహించిన ప్రత్యేక వైద్య పరీక్షల్లో వైద్యాధికారిణి రత్నకుమారి 19 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశారు. అనంతరం గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, ప్రధానమంత్రి వందన యోజన పథకం, ఆసుపత్రిలో ప్రసవాల ప్రాముఖ్యత, ఆరోగ్య ఆసరా, ప్రభుత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను డాక్టర్ రత్నకుమారి, ఎంపిహెచ్ఇఒ జె.మల్లికార్జునుడు, హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు వివరించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ మల్లికార్జునుడు, హెచ్ఇ బి.రామారావు, హెల్త్ విజిటర్ టి.మేరీమణి, ఎఎన్ఎంలు, వైద్య సిబ్బంది, అంగనవాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, పాల్గొన్నారు.

# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ

సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్విలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ- యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను - ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పాస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



## నివాస్ న్యూస్ సినిమా



ఈశాన్యామహేశ్వరి